శుక్రవారం 8, నవంబర్ 2024

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు

## రాష్ట్రంలో ఉన్నది ప్రజల ప్రభుత్వం

- వారి ఆలోచనలు, అవసరాలకు అనుగుణంగా పాలన
- నేడు విద్యా, వైద్యంతోపాటు రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు
- తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

13

## ఏంచేద్దామో మీరూ చెప్పండి?



- ఎస్సీ వర్గీకరణపై దళిత ఎమ్మెల్యేలతో సీఎం భేటీ
- అనుసరించాల్సిన ప్రణాళికపై విస్తృత చర్చ
- జనాభా దామాషాలో జిల్లా యూనిట్‌గా అమలు
- వర్గీకరణతో ఉప కులాలకు సమాన అవకాశాలు
- విద్యా, ఉద్యోగ, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత
- వ్యాపార అవకాశాలు కల్పించడం ద్వారా ఊతం
- కార్యాచరణ అమలుకు సన్నద్ధమవుదాం..
- ఆదినుంచీ దళితులకు అండగా తెదేపా
- సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

5




# వ్యవస్థలను కూలదోశారు!

- వైసీపీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని నాశనం చేసింది
- రూ.4.7లకు కొనాల్సిన యూనిట్‌ను రూ.7.61కి కొన్నారు
- ఆ పాపమే.. ఇప్పుడు ప్రజలకు భారమైంది
- ఐదేళ్ల విధ్వంసంతో విద్యుత్ రంగానికి రూ.1,29,503 కోట్ల నష్టం
- గత ప్రభుత్వం ధ్వంసం చేసిన విద్యుత్ రంగాన్ని గాడిన పెడతాం
- తాళ్లాయపాలెంలో రూ.505 కోట్లతో విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన సీఎం
- రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రాజెక్టులకు వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన

2



## సైకోల భరతం పడతా

- సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులపై సీఎం హెచ్చరిక
- ఆడబిడ్డలపై పోస్టింగులు పెడితే వదిలి పెట్టాలా?
- అలాంటివాళ్లకూ, మృగాలకు తేడా ఏముంది?
- తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

5

## నెం.1గా ఏపీ విద్యారంగం

### ఐదేళ్లలో తీర్చిదిద్దుతామని మంత్రి లోకేష్ ఉద్ఘాటన

- నైతిక విలువలతో కూడిన విద్యాబోధన అవసరం
- ఉద్యోగాల సృష్టికర్తలుగా యువతకు ప్రోత్సాహం
- నవీన ఆవిష్కరణలపై యువత దృష్టి సారించాలి
- ఇంటర్నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో పాల్గొన్న మంత్రి




- వివరాలు 6లో..



### విట్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో.. మంత్రి లోకేష్ సందడి

- విద్యార్థుల వినూత్న ఆవిష్కరణలను ఆసక్తిగా పరిశీలించిన మంత్రి
- అంతర్జాతీయ యూనివర్సిటీల స్టాల్స్ సందర్శన
- వీఐటీ ఇంటర్నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఫెయిర్ లాంఛనంగా ప్రారంభం

7

### ఎమ్మార్పీ ఉల్లంఘనలు, బెల్టు షాపులపై ఉక్కుపాదం

- తప్పుచేస్తే ఎంతటివారికైనా శిక్ష తప్పదు
- మంత్రి కొల్లు రవీంద్ర

- వివరాలు 6లో..

### దేవాదాయ శాఖలో త్వరలో 500 పోస్టుల భర్తీ : మంత్రి ఆనం

8

## గ్రామీణ వ్యవస్థ బలోపేతానికి పెద్దపీట

- పంచాయతీల నిధులను గత ప్రభుత్వం మాదిరి మళ్లించే ప్రసక్తే లేదు
- ఏ పంచాయతీ నిధులు అక్కడ అభివృద్ధికి వినియోగం
- వాలంటీర్లను గత ప్రభుత్వం మోసం చేసింది
- పంచాయతీల సమస్యలు వినేందుకు ప్రతి నెలా సమావేశం
- పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘాల ప్రతినిధుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

10




లోపలి పేజీల్లో..

### సోషల్ మీడియా సైకోలను వదలం

- సప్తసాగరాల ఆవల ఉన్నా ఈడ్చుకొస్తాం
- సిగ్గు లేకుండా నేరస్థులను వెనకేసుకొస్తున్న జగన్ రెడ్డి
- అక్రమ అరెస్ట్‌లంటూ మొసలి కన్నీరు
- ఐదేళ్ల అరాచకపాలన మరిచి విమర్శలా
- హెూం మంత్రి అనిత మండిపాటు

9

### దొంగలుగా మారిన వైసీపీ పటాలం

- వైసీపీ మూకల అరాచకాలపై ఫిర్యాదుల వెల్లువ
- భూ సమస్యలు పరిష్కరించాలంటూ బాధితుల విన్నపం
- టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలి వచ్చిన అర్జీదారులు

11

### వచ్చే ఎన్నికల నాటికి వైసీపీ గల్లంతే

- ప్రెస్‌మీట్ కాదది జగన్ డ్రామా!
- కూటమి ప్రభుత్వం వచ్చాక అరాచకాలను అరికట్టాం
- ఓర్వలేకే వైసీపీ సోషల్ మీడియాలో నీచమైన రాతలు
- SEEDAP చైర్మన్ దీపక్ రెడ్డి ధ్వజం

12

# వ్యవస్థలను కూలదోశారు!



అమరావతి (చైతన్య రథం): 'రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టేందుకు చర్యలకు శ్రీకారం చుట్టాం. గత ఐదేళ్ల ప్రభుత్వ కాలంలో భ్రష్టుపట్టిన అన్ని వ్యవస్థలను గాడిన పెట్టేందుకు ఇప్పటికే చర్యలు ఆరంభమయ్యాయి. వారసత్వంగా వచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నాం. 2019లో గద్దెనెక్కిన వైసీపీ.. విద్యుత్ రంగాన్ని ధ్వంసం చేసింది. రూ.1.26 లక్షల కోట్లు విద్యుత్ రంగంలో అప్పులు చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు తాకట్టుపెట్టారు. సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టులతో చేసుకున్న ఎంఓయూలు రద్దు చేసి వేధించారు. దేశం మొత్తం ఛీ కొట్టింది. దేశానికే పెట్టుబడులు రావని హెచ్చరించినా వినలేదు. సోలార్ ప్యానెల్‌కు చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం ఖర్చు చేయాల్సి ఉంది.. కానీ ప్యానెల్స్ నుండి వచ్చే విద్యుత్‌ను తీసుకోలేదు. దీంతో విద్యుత్ వాడకుండానే రూ.9 వేల కోట్లు డబ్బులు చెల్లించాల్సి వచ్చింది. రూ.9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచారు. రూ.32 వేల కోట్లకు పైగా భారాన్ని వినియోగదారులపై మోపారు. నాటి శని ఇంకా కొనసాగుతుంది. విండ్ పవర్ వాడకపోవడంతో రూ.500 కోట్లు కట్టారు. హిందూజా వద్ద ఒప్పందం ప్రకారం కొనుగోలు చేయకపోవడంతో రూ.1,235 కోట్లు చెల్లించారు. కృష్ణపట్నం, వీటీపీఎస్ పూర్తి చేయకపోవడంతో ఇప్పుడు ఖర్చులు పెరిగాయి. పోలవరం హైడల్ ప్రాజెక్టు పూర్తి చేయకపోవడంతో దానికీ ఇప్పుడు భారం పడుతోంది. దుర్మార్గులకు అధికారం ఇచ్చినందుకు పరిహారం ప్రజలు చెల్లించాల్సి వస్తోంది. ప్రజల సొమ్మును ఇష్టారీతిన దుర్వినియోగం చేశారు. రాబోయే ఐదేళ్లలో విద్యుత్‌ఛార్జీలు పెంచబోం' అని సీఎం చంద్రబాబు ప్రకటించారు. రాజధాని పరిధి లోని తుళ్లూరు మండలం తాళ్లాయపాలెంలో రూ.505 కోట్లతో నిర్మించిన 400/220 కేవీ గ్యాస్ ఇన్సులేటెడ్ విద్యుత్ ఉపకేంద్రాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించా రు. ఇదే ప్రాంగణం నుండి రాష్ట్రంలో రూ.702 కోట్ల తో నిర్మించిన 5 సబ్‌స్టేషన్లు ప్రారంభించి, రూ.4,665 కోట్లతో చేపట్టనున్న 14 ఏపీ ట్రాన్స్‌కో పనులకు వర్చు వల్‌గా శంకుస్థాపన చేశారు.

- వైసీపీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని నాశనం చేసింది
- రూ.4.7లకు కొనాల్సిన యూనిట్‌ను రూ.7.61కి కొన్నారు
- ఆ పాపమే.. ఇప్పుడు ప్రజలకు భారమైంది
- ఐదేళ్ల విధ్వంసంతో విద్యుత్ రంగానికి రూ.1,29,503 కోట్ల నష్టం
- గత ప్రభుత్వం ధ్వంసం చేసిన విద్యుత్ రంగాన్ని గాడిన పెడతాం
- తాళ్లాయపాలెంలో రూ.505 కోట్లతో విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన సీఎం
- రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రాజెక్టులకు వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన



### దేశంలోనే మొదటిసారి విద్యుత్ సంస్కరణలు

'నేను రాజకీయాల్లోకి రాకముందు రాష్ట్రంలో విద్యుత్ సరిగా ఉండేది కాదు. 1950లో కొన్ని ముఖ్య మైన ప్రాంతాల్లో మాత్రమే విద్యుత్ ఉండేది. కానీ ఇప్పు డు మన ఇంట్లోనే విద్యుదుత్పత్తి చేసుకుంటున్నాం. నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అసెంబ్లీలో విద్యుత్ కోతలపై చర్చలు జరిగేది. సమైక్య రాష్ట్రంలో కరెంట్ సరిగా లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ధర్నా లు చేసేవారు.వేసిన పంట ఇంటికి వస్తుందా? లేదా? అన్న అనుమానం కలిగేది. కానీ నాడు దేశంలోనే మొదటిసారి మనరాష్ట్రంలో సంస్కరణలు తీసుకొచ్చాం. దూరదృష్టితో తెస్తున్నామని చెప్తే విమర్శలు చేశారు. విద్యుత్ ఉంటేనే అభివృద్ధి, పేదరికం పోతుందని చెప్పి 1998లో సంస్కరణలతో పాటు రెగ్యులేటరీ కమిషన్ తెచ్చాం. కరెంట్ బిల్లులు కట్టలేదని నాటి పాలకులు రైతులను నిందించారు.సరిగ్గా ఆడిటింగ్ ఉండేదికాదు. కానీ మనం తెచ్చిన సంస్కరణలు దేశంమొత్తం అమలు చేసింది. 2004లో దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ సాధించాం. ఎంతమందికి కనెక్షన్లు కావాలన్నా ఇచ్చి లో-ఓల్టేజ్ లేకుండా చేశాం. మళ్లీ 2014లో ముఖ్య మంత్రి అయ్యే నాటికి 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉంది. వ్యవసాయానికి కూడా సరిగ్గా విద్యుత్ ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఆ ఇబ్బందులన్నీ అధిగమించి 4 నెలల్లోనే కోతల్లేని విద్యుత్ అందించాం. తలసరి విద్యుత్ వినియోగాన్ని, ఉత్పత్తిని పెంచాం. మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చడంతో పాటు ఐదేళ్ల లో ఒక్కసారి కూడా విద్యుత్‌ఛార్జీలు పెంచలేదు.మనకు వరంగా భగవంతుడు సూర్యరశ్మి ఇచ్చాడు. సోలార్ పెట్టుకుంటే విద్యుత్‌ను వినియోగించుకుని తక్కువ మోతాదులో బిల్లులు పొందవచ్చు.పంప్డ్ ఎనర్జీ విధానం కూడా వచ్చింది. కరెంట్ ఉత్పత్తిలో వినూత్న మార్పులు వస్తున్నాయి. ఒకప్పుడు బొగ్గు, జల విద్యుత్ మాత్రమే ఉండేది. కానీ ఇప్పుడు గ్యాస్, ఎండ, గాలితో విద్యుత్ తయారీ విధానం వచ్చింది' అని ముఖ్యమంత్రి వివరించారు.

### అవినీతి కక్కుర్తితో ఎక్కువ ధరకు విద్యుత్ కొన్నారు

'అమరావతిని ఎడారిగా చేశారు. పోలవరాన్ని నాశనం చేశారు - అంటూ సీఎం చంద్రబాబు గత ప్రభుత్వ వైఖరిని దుమ్మెత్తిపోశారు. శాఖలపై సమీక్షలు చేస్తుంటే ఆశ్చర్యమైన విషయాలు బయటకు వస్తున్నా యని, మద్య నిషేధమని చెప్పి అధికారంలోకి వచ్చి ఐదేళ్లు దొంగసారా అమ్ముకున్నాన్నారు. 25 ఏళ్లపాటు మద్యంపై ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. నేను ప్రమాణ స్వీకారం నుండి విద్యుత్ ఛార్జీలు పెంచ లేదు.గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చాలి. తప్పులు చేసిన వారు వెళ్లిపోయారు. మీరు కూడా కర్రుకాల్చి వాతలు పెట్టారు. నేను, నా మిత్రుడు డిప్యూటీ సీఎం పవన్ చరిత్రలో చూడని విజయంసాధించాం. 2022-23 లో సర్ ఛార్జీల పేరుతో రెగ్యులేటరీ కమిషన్‌కు పంపితే వాళ్లు అమలు చేశారు. వాళ్లు చేసిన పాపాన్ని మనం భరించాల్సి వస్తోంది. 2019-24 మధ్య 43,416 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొనుగోళ్లకు రూ.26వేల కోట్లు ఖర్చు పెట్టారు. యూనిట్‌ను రూ.7.61 రూపా యలకు కొన్నారు. అందుకే ముందు గానే అగ్రిమెంట్ చేసుకుంటే తక్కువ ధరకు వస్తుంది. మిగులు ఉంటే పవర్ గ్రిడ్‌కు ఇవ్వవచ్చు. 2019కి ముందు యూనిట్ ధర రూ.4.70 పైసలకు కొంటే గత ప్రభుత్వం రూ.7.61లకు కొనుగోలుచేసింది. యూనిట్‌ను రూ.3లు అదనంగా కొనుగోలు చేశారు. కమీషన్లకు కక్కుర్తిపడి ఎక్కువ ధరకు విద్యుత్ కొన్నారు.' అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### గల్లా పెట్టెను ఖాళీ చేసి చేశారు

'అధికారంలోకి వచ్చాం... నాటి పాలకుల తప్పులతో మాకు సమస్యలు మాములుగా లేవు. గల్లాపెట్టె ఖాళీ చేశారు. కేంద్రం ఇచ్చిన నిధులు మళ్లించారు. కేంద్రం లో నిబంధనలు ఉంటాయి. వాటికి అనుగుణంగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఖర్చులకు యూసీలు ఇవ్వ లేదు. జల్ జీవన్ మిషన్‌కు 45శాతం నిధులు వాటా ఇస్తే అవి కూడా దారి మళ్లించారు. వాటా ఇచ్చారు... వాటిని కూడా వేరే దానికి మళ్లించారు. రాష్ట్రంలో అన్ని రోడ్లపై గోతులు పెట్టారు. రోడ్లు నాగరికతకు చిహ్నం. కానీ గత పాలకులు నరకానికి రహదారులుగా మార్చారు. రూ.860కోట్లు ఖర్చు పెట్టి రోడ్లపై గుంత లు పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. సంక్రాంతి నాటికి ఒక్క గుంత కూడా ఉండదు. రాష్ట్రంలో అన్ని మున్సి పాలిటీల్లో 90లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను పెట్టారు. రాజకీయాల్లో ఉండటానికి అర్హతలేని వ్యక్తులు రాష్ట్రం లో ఉన్నారు.ఆడబిడ్డలను గత ప్రభుత్వం ఐదేళ్లు పెట్టిన ఇబ్బందులు చూశాను. అమరావతి మహిళల పోరాటాన్ని మనస్ఫూర్తిగా మెచ్చుకుంటున్నా. అమ రావతిని కాపాడిన ఘనత మహిళలదే. భవిష్యత్తులో ఎవరు ఉద్యమం చేయాలన్నా అమరావతి రైతులను చూసి నేర్చుకోవచ్చు. ఉద్యమాలు చేసి అమరావతిని కాపాడారు. నెంబర్ 1 సిటీగా అమరావతిని తీర్చిదిద్దడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.



## ముప్పైయేళ్ల చంద్రన్న స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్

# అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి పట్టం

సెప్టెంబరు 1, 1995న శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా తొలుత బాధ్యతలు చేపట్టి సెప్టెంబరు 1, 2024 నాటికి 30వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో.. మహోజ్వల విజయాలు కొన్ని.

## విజనరీ లీడర్ మన చంద్రన్న




## టెలికాం సంస్కరణలు - ప్రపంచస్థాయి గుర్తింపు

1. వాజ్ పెయ్, చంద్రబాబు నేతృత్వంలో యువశక్తిని ప్రోత్సహించి టెలికాం రంగంలో సంస్కరణలు
2. దేశానికి బలం యువత-ఆయుధం ఐటీ లక్ష్యంతో ఐటీ రంగం అభివృద్ధి
3. చంద్రబాబు కీర్తిని కొనియాడిన గ్లోబల్ ఇంటస్ట్రీ లీడర్‌లు బిల్ గేట్స్, సత్య నాదెళ్ల, చంద్రశేఖరన్ మొ..
4. చంద్రబాబు నేతృత్వంలోని కమిటీ సూచనల మేరకు టెలికాం రంగంలో ప్రైవేట్ సంస్థలకు గొప్ప అవకాశాలు కల్పిస్తూ టెలికాం విధానాన్ని ప్రవేశపెట్టింది కేంద్రం.
5. దీంతో 1997లో టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ను ఏర్పాటు చేసింది.
6. ఈరోజు ప్రతి ఒక్కరి చేతిలో సెల్ ఫోన్ ఉందంటే దానికి కారణం ఆనాటి టెలికాం సంస్కరణలే.
7. నవ్యాంధ్రప్రదేశ్‌లో సెల్‌కాన్, జియో వంటి కంపెనీలు రావడానికి విశేషమైన కృషి చేశారు.







తాళ్లాయపాలెంలో
రూ.505 కోట్లతో నిర్మించిన
400/220 కేవీ గ్యాస్ ఇన్సులేటెడ్ విద్యుత్
ఉపకేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు. ఇదే
ప్రాంగణం నుండి రూ.702 కోట్లతో నిర్మించిన 5 సబ్
స్టేషన్లు ప్రారంభించి, రూ.4,665 కోట్లతో చేపట్టనున్న
14 ఏపీ ట్రాన్స్‌కో పనులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన
సీఎం చంద్రబాబు.

















చైతన్యరథం

# సైకోల భరతం పడతా

## సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులపై సీఎం హెచ్చరిక

- ఆడబిడ్డలపై పోస్టింగులు పెడితే వదిలి పెట్టాలా?
- భావప్రకటనా స్వేచ్ఛ అంటే అశ్లీల పోస్టులా?
- అలాంటివాళ్లకూ, మృగాలకు తేడా ఏముంది?
- తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు



అమరావతి: ఆడబిడ్డలను కించపరిచేలా సోషల్ మీడియాలో ఇష్టానుసారం పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఏపీ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. దీనికోసం అవసరమైన చట్టాలు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాజధాని పరిధిలోని తాళ్లాయపాలెంలో గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్ స్టేషన్ (జీఐఎస్)ను ప్రారంభించిన అనంతరం సీఎం మాట్లాడారు. అధికారం పోయాక వైకాపా నేతలు అభివృద్ధికి ఆటంకం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని.. మానసికంగా దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తనతోపాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి అనిత, ఎమ్మెల్యేలపై అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. పవన్ కల్యాణ్ బిడ్డలపైనా ఇష్టారీతిన పోస్టులు పెట్టారని.. అలాంటి వారిని వదిలిపెట్టాలా? అని ప్రశ్నించారు. బాంబులకు కూడా భయపడలేదని.. కానీ తన గురించి అసెంబ్లీలో దుర్మార్గంగా మాట్లాడినప్పుడు కన్నీళ్లు పెట్టుకున్నానని చెప్పారు. కొవ్వు ఎక్కువై నేరస్థులుగా తయారవుతున్నారని తీవ్ర స్వరంతో సీఎం వ్యాఖ్యానించారు. ఆ కొవ్వును కరిగిస్తామన్నారు.

'సోషల్ మీడియాలోనూ కొందరు సైకోలు ఇష్టానుసారం పోస్టులు పెడుతున్నారు. అడ్డూఅదుపు లేకుండా ఆడబిడ్డలపై పోస్టులు పెట్టి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. వెధవలకు కుటుంబాలు లేవేమో... కానీ మనం గౌరవంగా బతుకుతున్నాం. నా సతీమణి గురించి అసెంబ్లీలో అసభ్యకరంగా మాట్లాడినప్పుడు కన్నీళ్లు పెట్టుకున్నా. అలాంటి మాటలు విన్నప్పుడు ఎంతటి సహనం గల మనిషికైనా బాధ, రోషం కలుగుతుంది. మదమెక్కిన ఆంబోతుల మాదిరి సోషల్ మీడియాలో చెప్పకూడని బాషలో పోస్టులు పెడుతున్నారు. వీళ్లపై చర్యలు తీసుకోకూడదా? వదిలి పెట్టాలా? మదం, కొవ్వు ఎక్కువై నేరస్తులుగా మారారు. వివేకానందరెడ్డి హత్యను సాక్షిలో మొదట గుండెపోటు అని ప్రసారం చేశారు. మరుసటి రోజు నారాసుర రక్తచరిత్ర అని నాపై వార్తలు రాశారు. శాంతిభద్రతలు ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి. మత విద్వేషాలు రెచ్చగొట్టేవారిపై పోరాడి మతసామరస్యాన్ని కాపాడాం. సీమలో ఫ్యాక్షన్ ముఠాలను అణగదొక్కాం. తల్లిదండ్రులను పోగొట్టుకున్న వాళ్లను ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా చదివించాం. హత్యకు హత్య సమాధానం కాదని చెప్పాం. జీవితాలు కోల్పోతారని చెప్పి చట్టపరంగా శిక్షిస్తామని నాడు చెప్పా. ఏ పార్టీ అయినా సమానంగా చూశాను... మా పార్టీ వాళ్లను కూడా అరెస్టు చేయించాను. కొందరు నేరస్తులు రాజకీయ ముసుగులో ఉన్నారు... ఘోరాలు చేస్తున్నారు. మనుషులను చంపుతున్నారు...ఆస్తులను కొట్టేస్తున్నారు' అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అశ్లీల పోస్టులు పెట్టడం భావవ్యక్తీకరణ స్వేచ్ఛా?

'ప్రజాస్వామ్యం అంటూ ఆడబిడ్డలను తిడతారా? యజ్ఞంలా అభివృద్ధి చేస్తుంటే మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారు. అన్ని చట్టాలు పరిశీలిస్తాం. మహిళల వ్యక్తిత్వాన్ని హననం చేస్తే ఖబడ్దార్. హద్దులు మీరి ప్రవర్తిస్తే ఊరుకునేది లేదు. గత ప్రభుత్వం చేసిన దరిద్ర పనులతో ఎక్కడిక్కడ గంజాయి వచ్చింది. నాలుగేళ్ల ఆడబిడ్డలపై అత్యాచారాలు చేస్తున్నారు. వాళ్లు మనుషులేనా.? కొవ్వెక్కి ప్రవర్తిస్తే తాట తీస్తా. పోలీసులు కూడా ఆలోచించుకుని పనిచేసి నేరస్తులపై పైచేయి సాధించాలి. పోస్టులు పెట్టడం భావవ్యక్తీకరణ అని మాట్లాడుతున్నారు. ఆడబిడ్డల వ్యక్తిత్వాన్ని హననం చేయడం భావవ్యక్తీకరణా.? అసభ్యకరమైన, అశ్లీల పోస్టులు పెట్టడమా.? ఏ చట్టం మీకు అధికారం ఇచ్చింది? జడ్జి కుటుంబ సభ్యులపైనా పోస్టులు పెడితే చెప్పుకోలేని పరిస్థితి. ప్రజాచైతన్యం లేకుంటే దుర్మార్గులు చెప్పే మాటలు కొంతమంది కూడా నమ్ముతారు. నేరస్తులకు ఆడబిడ్డలంటే గౌరవం లేదు. ఆ పార్టీలో ఉండే అర్హత ఆడబిడ్డలకు ఉందా? ఏ ఆడబిడ్డపైనా అసభ్యకరమైన పోస్టు పెట్టొద్దని కూటమి పార్టీల కేడర్‌కు కూడా చెప్తున్నా. వైసీపీ వాళ్లకు ఎక్కడ వాత పెట్టాలో అక్కడ పెట్టి బుద్ధి చెప్తా. రాజకీయంగా మాట్లాడితే తప్పులేదు. వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడితే ఊరుకునేది లేదు. పద్ధతి ప్రకారం మేం చేసే రాజకీయాన్ని ఎదుర్కోలేక రౌడీలతో బెదిరిస్తే పరిణామాలు వేరేలా ఉంటాయి. దుర్మార్గుల నుండి రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### మీకూ, మృగాలకు తేడా ఏంటి?

"నేరస్థులు రాజకీయ ముసుగులో ఉన్నారు.. ఘోరాలు చేస్తున్నారు. ఆస్తులు కొట్టేస్తున్నారు. అదే సమయంలో ప్రశ్నిస్తే ప్రజాస్వామ్యం అంటున్నారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని సాక్షిలో ప్రసారం చేశారు. నేనూ నమ్మాను. ఆ తర్వాత అది భయంకరమైన హత్య అని తేలింది. కరుడుగట్టిన నేరస్థుడు ఎలాంటి పనులు చేస్తాడో గుర్తుపెట్టుకోవాలి. దేశం, ప్రపంచంలో ఉండే చట్టాలన్నీ అధ్యయనం చేస్తా. ఆడబిడ్డలకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తిస్తే ఖబడ్దార్. హద్దులు దాటితే ఉపేక్షించేది లేదు. చేతగానితనం అనుకోవద్దు. మీరు మనుషులేనా? మీకూ, మృగాలకు తేడా ఏంటి? భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ అంటే ఆడబిడ్డల వ్యక్తిత్వాన్ని హననం చేయడమా? అసభ్య, అశ్లీల పోస్టులు పెట్టడమా? ఏ చట్టం మీకు ఈ హక్కు ఇచ్చింది? దీనిపై సీరియస్ గా ఆలోచిస్తున్నా. పకడ్బందీగా చట్టం తీసుకొస్తాం. నేరస్థుల కట్టడి చేసేందుకు పోలీసులను సమర్థంగా తీర్చి దిద్దుతాం" అని చంద్రబాబు అన్నారు.

# ఏంచేద్దామో మీరూ చెప్పండి?

అమరావతి (చైతన్య రథం): దళిత ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమావేశమయ్యారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై కూటమి పార్టీల దళిత ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చర్చించారు. వర్గీకరణ అమలు ద్వారా దళితుల్లోని ఉప కులాలందరికీ దామాషా ప్రకారం సమాన అవకాశాలు కల్పించి వారికి ఊతమిచ్చేలా పనిచేయాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పుతో పాటు... ఎన్నికల హామీ కూడా ఉన్నందున కార్యాచరణపై ఎమ్మెల్యేలతో సీఎం చర్చించారు. జనాభా దామాషా పద్ధతిలో జిల్లా ఒక యూనిట్‌గా వర్గీకరణ అమలు చేస్తామన్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు వర్గీకరణ అమలు చేశామని... తరువాత న్యాయ సమస్య కారణంగా కార్యక్రమం నిలిచిపోయిందని సీఎం గుర్తు చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో వివిధ రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేయడానికి సిద్ధమయ్యాయని... ఎవరికీ అన్యాయం జరగకుండా జిల్లా ఒక యూనిట్‌గా వర్గీకరణ అమలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్టు సీఎం తెలిపారు. తెలుగుదేశం పార్టీ దళితులకు మొదటినుంచీ అండగా ఉందంటూ.. జస్టిస్ పున్నయ్య కమిషన్ ద్వారా అంటరానితనంవంటి సామాజిక రుగ్మతలను రూపుమాపామని సీఎం గుర్తు చేశారు. 2014 తరువాత జీవో నెంబర్ 25 ద్వారా దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చుపెట్టామన్నారు. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పుతో వర్గీకరణపై స్పష్టత వచ్చింది కాబట్టి దీనికి అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సీఎం వివరించారు. వర్గీకరణ అమలుపై కమిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీనితోపాటు దళిత వర్గాన్ని పైకి తెచ్చేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాల్సి ఉందని సీఎం అన్నారు. విద్యా, ఉద్యోగ, నైపుణ్యాభివృద్ధితోపాటు వ్యాపార అవకాశాలు కల్పించడం ద్వారా దళిత జాతి సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని సీఎం అన్నారు. 2014లో బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్‌తో పాటు అనేక కార్యక్రమాలు అమలు చేసిన విషయాన్ని ఎమ్మెల్యేలు గుర్తు చేశారు. చంద్రన్న బాట పేరుతో ప్రతి దళితవాడలో నాడు సిమెంట్ రోడ్లు వేశారని ఎమ్మెల్యేలు గుర్తుచేశారు. గత ఐదేళ్లలో దళిత వాడల్లో ఒక్క రోడ్డు కూడా వెయ్యలేదని... ఒక్క టాయిలెట్ కట్టలేదని ఎమ్మెల్యేలు వ్యాఖ్యానించారు. దళిత కుటుంబాల్లో పెద్దఎత్తున మరుగుదొడ్లు నిర్మించి మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన విషయాన్ని ఎమ్మెల్యేలు ప్రస్తావించారు. గత ఐదేళ్లలో దళిత జాతి తీవ్ర అణచివేతకు, వివక్షకు గురైందని... గత ప్రభుత్వ దళిత వ్యతిరేక విధానాలతో తమ వర్గ ప్రజల జీవన ప్రమాణాలు తీవ్రంగా పడిపోయాయని ఎమ్మెల్యేలు సీఎంకు వివరించారు. అవన్నీ దళిత జాతి ప్రజలు గుర్తు పెట్టుకున్నారని.... అందుకే 2019లో జరిగిన తప్పును సరిదిద్దుకుని రెండు తప్ప అన్ని దళిత నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించారని ఎమ్మెల్యేలు వ్యాఖ్యానించారు. నేడు గ్రామాల్లో దళితులు కౌలు రైతులుగా సాగు చేస్తున్నారని.. వారికి ప్రభుత్వ ప్రయోజనాలు, పథకాలు అందేలా చూడాలని ఎమ్మెల్యేలు కోరారు. వచ్చే ఐదేళ్లలో దళిత వర్గాన్ని నిలబెట్టేందుకు ఏం చేయాలి... వారి సమగ్ర అభివృద్ధికి ఎటువంటి విధానాలు అమలు చేయాలనే విషయంపై ప్రత్యేక ఆలోచనలు చేస్తున్నట్టు సీఎం చంద్రబాబు వివరించారు. 'మీరంతా స్వశక్తితో ఎదిగి ఇక్కడి వరకు వచ్చారు. నేడు ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా ఉన్నారు. మీకు వచ్చిన అవకాశాల ద్వారా దళిత ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి' అని సీఎం ఉద్బోధించారు. మొన్నటి ఎన్నికల్లో 29 ఎస్సీ సీట్లకుగాను 27 నియోజకవర్గాల్లో ప్రజలు గెలిపించారని... వారి నమ్మకాన్ని నిజం చేస్తామని సీఎం అన్నారు. మళ్లీ మీ అందరినీ 2029లో ఎమ్మెల్యేలుగా గెలిపించుకుంటానని సీఎం అన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా ఉంటారా? కంటిన్యూగా ఎమ్మెల్యేగా ఉంటారా? అనే విషయం మీ చేతిల్లో కూడా ఉంటుందంటూ సీఎం నవ్వుతూ వ్యాఖ్యానించారు. గెలిపించిన ప్రజల కోసం నిరంతరం పనిచేయాలని ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు సూచించారు.



- ఎస్సీ వర్గీకరణపై దళిత ఎమ్మెల్యేలతో సీఎం భేటీ
- అనుసరించాల్సిన ప్రణాళికపై విస్తృత చర్చ
- జనాభా దామాషాలో జిల్లా ఒక యూనిట్‌గా అమలు
- వర్గీకరణతో ఉప కులాలకు సమాన అవకాశాలు
- విద్యా, ఉద్యోగ, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత
- వ్యాపార అవకాశాలు కల్పించడం ద్వారా ఊతం
- కార్యాచరణ అమలుకు సన్నద్ధమవుదాం..
- ఆదినుంచీ దళితులకు అండగా నిలిచింది తెదేపా
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ



చైతన్యరథం

# నెం.1గా ఏపీ విద్యారంగం

## ఐదేళ్లలో తీర్చిదిద్దుతామని మంత్రి లోకేష్ ఉద్ఘాటన

- నైతిక విలువలతో కూడిన విద్యాబోధన అవసరం
- ఉద్యోగాల సృష్టికర్తలుగా యువతకు ప్రోత్సాహం
- నవీన ఆవిష్కరణలపై యువత దృష్టి సారించాలి
- ఇంటర్నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో పాల్గొన్న మంత్రి



అమరావతి(చైతన్యరథం): రాబోయే ఐదేళ్లలో ఏపీ విద్యారంగాన్ని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. అమరావతిలోని విట్ (విఐటీ) యూనివర్సిటీ ప్రాంగణంలో విట్ - ఏపీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఫెయిర్ (IHEF)ను మంత్రి లోకేష్ గురువారం ప్రారంభించారు. విద్యార్థులు రూపొందించిన అధునాతన డ్రైవర్ లెస్ వ్యాన్, డ్రోన్, రోబో వంటి నవీన ఆవిష్కర ణలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ... యువత ఉద్యోగం సాధించే విధంగా కాకుండా, ఉద్యోగాల సృష్టి కర్తలుగా తయారు కావాలని పిలుపు ఇచ్చారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని స్టార్టప్‌లను ప్రారంభించాలన్నారు. ఇందుకు ఏపీ ఇన్నొవేషన్ సొసైటీ సంపూర్ణ సహాయ, సహకారాలను అందిస్తుందని, రూ.250 కోట్లతో సీడ్ ఫండ్‌ను కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. విశాలమైన ఆలోచనా దృక్పథంతో ముందుకుసాగుతూ యువత తమ కలలను సాకారం చేసుకోవాలని అభిలషించారు. నైతిక విలువలతో కూడిన విద్యావ్యవస్థను తయారు చేయడమే మా లక్ష్యం. రాబోయే పాతికేళ్లు భారత్ యుగం. అంతర్జాతీయంగా వస్తున్న అధునాతన సాంకేతిక మార్పులకు అనుగుణం గా పునరావిష్కరణలపై దృష్టిసారించాలి. అవుట్ పుట్స్‌పై కాకుండా అవుట్ కమ్స్‌పై విట్ వంటి విద్యా సంస్థలు శ్రద్ధ వహించాలని మంత్రి లోకేష్ సూచించారు.

### గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

జీవితంలో గెలుపే ఏకైక లక్ష్యంగా యువత ముందుకు సాగాలి. అంతర్జాతీయ పరిణామాలను గమనిస్తూ నవీన ఆవిష్కరణలపై దృష్టిపెట్టాలి. స్టాన్ ఫోర్డ్‌లో ఎంబీఏ చేశాక 2005లో నేను ప్రపంచ బ్యాంకులో పనిచేశాను.అందరి లాగానే నేను కూడా ఒడిదుడుకులను చవిచూశాను. 2017లో రాష్ట్ర మంత్రిగా ఎంతో అభివృద్ధి చేశాను. 1985 తర్వాత ఎప్పుడూ గెలవని మంగళగిరిలో 2019 ఎన్నికల్లో నేను పోటీచేశాను.మంగళగిరి ప్రజలు నన్ను 5300 ఓట్లతో ఓడించారు. రెండు, మూడు రోజులు బాధ పడ్డా. తర్వాత ఐదేళ్లు ప్రజలకు అండగా నిలబడ్డా ను.ఇటీవల ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ప్రజలు నన్ను గెలిపించారు. యువత కష్టసుఖాలను సమా నంగా స్వీకరిస్తూ లక్ష్యసాధన కోసం ముందుకు సాగాలి. అందుకు నన్ను ఉదాహరణగా తీసు కోవాలి. ప్రస్తుతం రాష్ట్రంలో విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయి. రాజధాని అమరావతి పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. తాము ఎంచు కున్న రంగంలో ఉన్నతస్థాయికి చేరేందుకు యువత ప్రణాళికాబద్ధంగా ముందడుగు వేయాలని మంత్రి లోకేష్ హితవు పలికారు.

### ప్రపంచస్థాయి నగరంగా అమరావతి

గత ఐదేళ్లు ఆంధ్రప్రదేశ్ చీకటిరోజులను చవి చూసింది. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నేతృత్వాన మళ్లీ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 150 రోజులుగా అభివృద్ధి పట్టాలెక్కింది. ఇప్పుడు పారిశ్రా మికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తు న్నారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీ కరణ విధానానికి కట్టుబడి పనిచేస్తున్నాం. అమరావతి ని సకల సౌకర్యాలతో ప్రపంచస్థాయి నగరంగా తీర్చి దిద్దుతాం.ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి అను గుణంగా ఏపీ సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నాం. రాబోయే పాతికేళ్లలో ప్రపంచంలోనే బలమై న ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగేందుకు అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను 2ట్రిలియన్ డాలర్ల ఎక నామీగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. రాబోయే రోజుల్లో ఏపీని దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయంగల రాష్ట్రంగా తయారుచేస్తాం.1980-90దశకాల్లో వచ్చిన సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థను మార్చేశాయి. అందు లో భాగంగా వచ్చిన అవకాశాలను ఉపయోగించుకొని చంద్రబాబునాయుడు సైబరాబాద్‌ను నిర్మించారు. ఫలి తంగా ఈరోజు భారత సాఫ్ట్ వేర్ రంగంలో 20శాతం మంది తెలుగువారే ఉన్నారు. ప్రపంచస్థాయి దిగ్గజ కంపెనీలైన మైక్రో సాఫ్ట్, గూగుల్, అడోబ్, బ్యాంక్ ఆఫ్ అమెరికా వంటి సంస్థల్లో భారతీయులు కీలక స్థానాల్లో ఉన్నారు. చైనా, అమెరికా, జపాన్ మోడల్‌ను కాకుండా భారత్ మోడల్ విద్యావ్యవస్థను ఇతర దేశా లు అనుసరించే విధంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

### బలమైన విద్యావ్యవస్థకు కలసి పనిచేద్దాం

ఏపీ విద్యార్థులను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ విశ్వవిద్యాలయాలతో కనెక్ట్ చేయడానికి విట్ -ఏపీ వేదికను అందించడం అభినందనీయం. అమరావతికి ప్రపంచం నలుమూలల నుంచి విదేశీ యూనివర్సిటీల ప్రతినిధులు రావడం హర్షణీయం. యువత ఆకాంక్షల కు మద్దతుగా నవీన ఆవిష్కరణలు, పరిశోధనలు, అక డమిక్ ఎక్సలెన్స్‌లో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉండేలా బలమైన విద్యావ్యవస్థ నిర్మాణానికి కలిసి పని చేద్దాం. ఈ ఈవెంట్ ద్వారా ఏపీ విద్యార్థులు సాధించే విజయ గాథల కోసం నేను ఎదురు చూస్తాను. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగస్వాములైన అన్ని విశ్వవిద్యాలయా లు, విద్యా సంస్థలు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లి దండ్రులకు మంత్రి లోకేష్ ధన్యవాదాలు తెలిపారు.
కాగా భారత్‌లో విద్యారంగ బడ్జెట్ పెరగాల్సిన అవసరం ఉందని విట్ ఏపీ ఛాన్స్‌లర్ జి.విశ్వనాథన్ అభిప్రాయపడ్డారు. గతఏడాది కేంద్రబడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 2.9శాతం మాత్రమే కేటాయించారు. అభి వృద్ధి చెందిన దేశాల్లో విద్యారంగానికి 4నుంచి 6శాతం వరకు ఖర్చుచేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో విట్-ఏపీ వ్యవస్థాపకుడు జి.విశ్వనాథన్, వైస్ ఛాన్సల ర్ ఎస్.వి.కోటారెడ్డి,రిజిస్ట్రార్ జగదీష్ చంద్రమురుగన్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ కోఆర్డినేటర్ గోస్వామి, ప్రొఫె సర్ రీతు వర్గీస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీ ఉల్లంఘనలు, బెల్టు షాపులపై ఉక్కుపాదం

- తప్పుచేస్తే ఎంతటివారికైనా శిక్ష తప్పదని స్పష్టం చేయాలి
- కల్తీ మద్యం రహిత రాష్ట్రంగా ఏపీని తయారు చేద్దాం
- తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందించాలి
- డీ అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- ఎక్సైజ్ అధికారులతో సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర




అమరావతి (చైతన్యరథం): మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ఉల్లంఘనలు, బెల్టు షాపుల ఏర్పాటును సహించేది లేదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మంగళగిరిలోని ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో మద్యం షాపుల నిర్వహణపై ఆ శాఖ ఉన్నతాధికారులతో గురువారం మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా బెల్టు షాపులు, ఎమ్మార్పీ ఉల్లంఘనలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. కొత్త మద్యం పాలసీ అమలు, షాపుల కేటాయింపును పారదర్శకంగా పూర్తి చేసినందుకు అధికారులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. 3396 మద్యం షాపుల కేటాయింపులో ఎక్కడా ఎలాంటి వివాదాలకు తావులేకుండా చేయడం సంతోషకరం అన్నారు.

గత కొద్ది రోజులుగా మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ఉల్లంఘనలు, బెల్టు షాపుల ఏర్పాటుపై వస్తున్న ఆరోపణలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవలని సూచించారు. బెల్టు షాపులు ఏర్పాటు చేసినట్లు తేలితే ఎంతటివారినైనా ఉపేక్షించొద్దన్నారు. ఎక్కడైనా ఉల్లంఘనలు జరిగినట్లు గుర్తిస్తే భారీ జరిమానాలతో పాటు కఠినమైన చర్యలు తప్పవని, మాట వినకుంటే షాపు లైసెన్సు కూడా రద్దు చేస్తామనే హెచ్చరిక షాపుల నిర్వాహకులందరికీ తెలియజేయాలి.

ప్రజారోగ్యమే ధ్యేయంగా మద్యం పాలసీని అమల్లోకి తీసుకొచ్చాం. మద్యం అమ్మకాల్లో ఎలాంటి కల్తీని ఉపేక్షించేది లేదని, బెల్టు షాపులను పూర్తిగా కట్టడి చేయాలని సూచించారు. కల్తీ మద్యం నివారించడానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకున్నాం. ప్రాథమిక స్థాయిలో ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్‌పై ఇప్పటి వరకు 6 పారామీటర్స్ ప్రకారం పరీక్షలు జరుగుతుండగా.. ప్రస్తుతం వాటిని 13కు పెంచడం ప్రజలపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. ఇప్పటి వరకు బాట్లింగ్‌కి సిద్ధంగా ఉన్న విస్కీ, బ్రాందీ, వోడ్కా, రమ్‌లో ఆల్కహాల్ శాతాన్ని మాత్రమే పరీక్షిస్తుండగా.. ఇకనుండి తొమ్మిది రకాలుగా పరీక్షించాలని నిర్ణయించాం. ఈ పరీక్షలకు గ్యాస్ క్రోమెటోగ్రఫీ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చాం. డీఖా, ఖీూాూ× మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎక్సైజ్ ల్యాబుల్లో పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని అధికారులను మంత్రి రవీంద్ర ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కల్తీ మద్యం రహిత రాష్ట్రంగా మార్చేలా చూడాలని అధికారులను సూచించారు. మద్యం వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే సమయంలో డీ అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేసి మద్యం వ్యసనం నుండి ప్రజలను బయటపడేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.

సమావేశంలో ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా, ఎక్సైజ్ డైరెక్టర్ నిశాంత్ కుమార్, ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, అడిషనల్ కమిషనర్లు, జాయింట్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, ఎక్సైజ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు

- విద్యార్థుల వినూత్న ఆవిష్కరణలను ఆసక్తిగా పరిశీలించిన మంత్రి
- అంతర్జాతీయ యూనివర్సిటీల స్టాల్స్ సందర్శన
- వీఐటీ ఇంటర్నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఫెయిర్ లాంఛనంగా ప్రారంభం

## విట్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో..

# మంత్రి లోకేష్ సందడి




అమరావతి (చైతన్యరథం): ప్రజా రాజధాని అమరావతి ఐనవోలులోని ప్రఖ్యాత విద్యాసంస్థ వీఐటీ-ఏపీ (విట్-ఏపీ) ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన ఇంటర్నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆద్యంతం సందడి చేశారు. ముందుగా వర్సిటీ చేరుకున్న మంత్రి లోకేష్‌కు యూనివర్సిటీ నిర్వాహకులు, సిబ్బంది, విద్యార్థులు రెడ్ కార్పెట్ వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. యూనివర్సిటీ ఆధ్వర్యంలో మొదటి అంతర్జాతీయ ఉన్నత విద్య ప్రదర్శనను పురస్కరించు కుని యూనివర్సిటీ ప్రాంగణంలో మొక్కను నాటారు.

### ఆసక్తిగా పరిశీలించిన మంత్రి

అంతర్జాతీయ ఉన్నత విద్య ప్రదర్శనలో వివిధ దేశాల ప్రతినిధులు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను మంత్రి ఆసక్తిగా తిలకించారు. తమ దేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు గల అవకాశాలు, కోర్సుల వివరాలు, అడ్మిషన్లు, ఉపకారవేతనాలు, సౌకర్యాలు వివరిస్తూ అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, కెనడాకు సంబంధించిన ప్రతినిధులు ఈ స్టాల్స్ ను ఏర్పాటుచేశారు. స్టాల్స్ మొత్తం కలియతిరిగిన మంత్రి లోకేష్ ఆయా దేశాల ప్రతినిధులతో సంభాషించారు. ఆయా దేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు అందిస్తున్న కోర్సులు, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విట్ యూనివర్సిటీ విద్యార్థులు వినూత్నంగా రూపొందించిన వివిధ ఆవిష్కరణలను మంత్రి నారా లోకేష్ వీక్షించారు. వ్యవసాయ పనులకు తక్కువ ఖర్చులో లభ్యమయ్యే, వరదలను గుర్తించగల అత్యాధునిక డ్రోన్‌ను ప్రదర్శించగా మంత్రి ఆసక్తిగా తిలకించారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు విద్యార్థులు రూపొందించిన డ్రైవర్ రహిత వాహనం, రోబోటిక్ హ్యాండ్ రోవర్, స్మార్ట్ డాగ్ కోలార్, నెక్స్ట్ జనరేషన్ పీహెచ్ సెన్సార్స్ కలిగిన శక్తి 2.0, మూడు సెకన్లలో 180 కి.మీ స్పీడ్ అందుకోగల హైస్పీడ్ డ్రోన్, హ్యూమనాయిడ్ రోబోట్‌ను మంత్రి పరిశీలించారు. ఆయా ఆవిష్కరణల గురించి విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తమ సృజనతో అద్భుత ఆవిష్కరణలను రూపొందించిన విద్యార్థులను అభినందించారు. వారితో కలిసి సెల్ఫీలు, ఫోటోలు దిగారు.

















# దేవాదాయ శాఖలో త్వరలో 500 పోస్టుల భర్తీ

- దేశీయ రకం గోవులను పెంచేవారికి 5 శాతం సబ్సిడీ
- ముఖ్యమంత్రి చేతుల మీదుగా త్వరలో వేద విద్యార్థులకు నిరుద్యోగ సంభావన
- నాణ్యమైన సామాగ్రితోనే ప్రసాదాలు, అన్న ప్రసాద తయారీ
- దేవాలయాలన్నీ ఆధ్యాత్మికత, పరిశుభ్రతతో కళకళలాడాలి
- అన్ని ఉమ్మడి జిల్లాల్లోనూ వేద సభలు
- అధికారులతో సమీక్షలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయరెడ్డి



అమరావతి (చైతన్యరథం): దేవాదాయశాఖలో ఖాళీగా ఉన్న వివిధ క్యాడర్లలోని అధికారులు, అర్చకులకు సంబంధించి 500 పోస్టులను త్వరలోనే భర్తీ చేయనున్నామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. గొల్లపూడిలోని దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో గురువారం దేవాదాయ శాఖ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవాదాయ శాఖలో చాలా కాలంగా ఖాళీగా ఉన్న అర్చక విభాగం, పరిపాలనా పరమైన విభాగాల్లో సిబ్బందిని నియమించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

దేవాలయాలన్నీ పరిశుభ్రత, ఆధ్యాత్మికతతో కళకళలాడేట్లుగా అధికారులందరూ పనిచేయాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఆలయానికి ఒక చరిత్రఉందని,దానిని కాపాడే విషయంలో నిర్లిప్తత ఉండకూడదన్నారు. కార్తీక మాసంలో నిర్దేశించిన ప్రాంతాల్లో చతు ర్వేద సభలు నిర్వహించాలని, అందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గడచిన నాలుగు నెలల కాలంలో దేవాదాయ శాఖలో అనేక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.ఇంత వరకు దేవాదాయశాఖ అంటే చాలా చిన్నదిగా భావించే అందరి భ్రమలను తొలగిస్తూ ఈ శాఖ ఎంతో గొప్పది అనే విధంగా పేరు సాధించామని, ఈ పేరు చిరకాలం నిలిచిపోయేలా అధికారులందరూ సమష్టిగా పనిచేయాలన్నారు. 50వేలకు పైబడిన ఆదాయం ఉన్న దేవాలయాల్లోని అర్చకులకు కనీస వేతనం రూ.15 వేలు ఉండేలా నిర్ణయంతీసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. దేవాలయాల ట్రస్టు బోర్డుల్లో అదనంగా ఇద్దరు సభ్యులను నియమించాలన్న నిర్ణయానికి సంబంధించిన ఆర్డినెన్స్ త్వరలో జారీ అవుతుందన్నా రు. నిర్దేశిత కాలపరిమితితో, స్పష్టమైన మార్గదర్శకాలతో సభ్యుల నియామకానికి నోటిఫికేషన్‌ను వెలువరిస్తామన్నారు.

### అన్ని జిల్లాల్లోనూ వేద సభలు

దసరా నవరాత్రుల సందర్భంగా కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో నిర్వహించిన వేదపారాయణం పండితులనే కాకుండా పామరులను కూడా ఉత్తేజితం చేసిందన్నారు.దానిని ఒకప్రాంతానికే పరిమితం చేయకుండా, వేద పఠనం విశిష్టత, వేద స్ఫూర్తి నలుదిశలా కొనసాగుతూ, దాని అర్థాన్ని తెలు సుకోవాలనే ఉత్సుకత అందరిలో వచ్చేలాచూడాలన్న లక్ష్యంతో ఉమ్మడి జిల్లాలన్నిటా వేదసభలను నిర్వహించాలన్నారు. వేదాధ్యయనం చేసి,ఉపాధికోసం ఎదురు చూస్తున్న వేద పండితులకు, నారా లోకేష్ యువగళం స్ఫూర్తితో సంభావన పేరుతో నెలకు 3వేలు అందించేందుకు ఉత్తర్వులు జారీ చేశామని,ఈ పథకం కింద గుర్తించిన సుమారు 600 మందికి త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఈ లబ్ధిని అందించనున్నామన్నారు.

### నాణ్యతలో రాజీ వద్దు

దేవాలయాల్లో ప్రసాదం, అన్న ప్రసాదం తయారీలో వినియోగించే సామగ్రి అంతటినీ, ఏ గ్రేడ్ రకానివే వినియోగించేలా చూడటానికి, కేంద్రీకృత వ్యవస్థను తీసుకురానున్నామని, ఇందుకు సంబంధించిన విధివిధానాలను రూపొందిస్తున్నామన్నారు. అంతేకాకుండా, ఆయా దేవాలయాల్లో పారిశుద్ధ్య పనులు, భద్రతా ఏర్పాట్లు, ఇతరత్రా మానవ వనరుల వినియోగంలో కుడా కేంద్రీకృత విధానాలు తీసుకువస్తున్నామన్నారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలోని ప్రధానమైన దేవాలయాన్నిటిలోనూ ప్రసాదం రుచి గతంలో కంటే మెరుగ్గా ఉందన్న ఫీడ్ బ్యాక్ వస్తోందన్నారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎలాంటి రాజీ పడవద్దన్నారు. అవసరాలకు అనుగుణంగా ఆవు నెయ్యిని సరఫరా చేసేందుకు వీలుగా, దేశీయ గోవులను పెంచేందుకు ఆసక్తి చూపే వారికి దేవాదాయశాఖ తరపున 5శాతం సబ్సిడీ ఇవ్వాలనే ఆలోచన ఉందన్నారు. అంతేకాకుండా ఆయా దేవాలయాలకు దాతలు వివిధ రూపాల్లో విరాళాలు ఇస్తుంటారని, వాటిపై దాతల పేర్లు తప్పకుండా ఉండేలా చూడటంతోపాటు, వారికి ఆలయాల్లో సముచిత గౌరవమిస్తే, మరింత మంది దాతలు ముందుకు వస్తారన్న విషయాన్ని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లందరూ గుర్తించుకోవాలన్నారు. అలాగే దాతలిచ్చిన విరాళాల వివరాలను ఎలక్ట్రానిక్ రూపంలో తప్పని సరిగా రికార్డు చేయాలన్నారు.

### ఆలయాల ఆస్తులు పరిరక్షించాలి

ఆలయాల ఆస్తులు పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, ఇప్పటికే వివిధ రకాలుగా కబ్జా అయిన వాటిపై సమగ్రంగా నివేదిక రూపొందించాలన్నారు. అలాగే కొంత మంది అధికారులు ప్రైవేటు వ్యక్తుల భూములను 22(ఎ) కింద గుర్తించినందువల్ల, ఆయా వ్యక్తులు నష్టపోతున్నారని, దేవాదాయశాఖ అధికారులు, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుని, జిల్లా కలెక్టర్ ద్వారా సమస్యను పరిష్కరించాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి ఆలయంలోనూ ఆయా దేవతామూర్తుల నామస్మరణ క్రమం తప్పకుండా జరిగేలా ఆలయం విశిష్టతను కాపాడాలని మంత్రి వివరించారు.

పర్యాటక శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరలోనే టెంపుల్ టూరిజంను అభివృద్ధి చేస్తామని, ఇందుకోసం నియమించిన మంత్రివర్గ ఉప సంఘం సమావేశం కూడా త్వరలోనే నిర్వహించనున్నామన్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, అదనపు కమిషనర్లు చంద్రకుమార్, రామచంద్రమోహన్‌లతో పాటు పలువురు ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.




## పేదవర్గాల పిల్లల కోసం...

కింబర్లీ- క్లార్క్ ఇండియా సంస్థ చిన్నారుల కోసం 3.89 లక్షల డైపర్లను విరాళంగా ఇచ్చింది. నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని రూ.34.95 లక్షల విలువైన 3.89 లక్షల డైపర్లను పేదవర్గాల పిల్లలకు ఇచ్చేందుకు విరాళంగా అందించింది. సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిసి కింబర్లీ- క్లార్క్ మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ ఆస్థాన, సంస్థ ప్రతినిధి ప్రీతి బినోయ్ డైపర్ల కోసం చెక్కును అందించారు. కార్యక్రమంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి పాల్గొన్నారు.

విజయవాడ వరద బాధితులకు కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం సీఎం సహాయ నిధికి రూ.90,54,999లను విరాళంగా అందించారు. సీఎం చంద్రబాబు నాయుడుని సచివాలయంలో కలిసి చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు, నియోజకవర్గ నేతలను సీఎం అభినందించారు.





ముఖ్యమంత్రి చంద్రబాబును గురువారం మడకశిర ఎమ్మెల్యే, తితిదే పాలక మండలి సభ్యుడు ఎంఎస్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. తితిదే పాలకమండలి సభ్యునిగా నియమించి వెంకన్నకు సేవ చేసుకునే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వేంకటేశ్వర స్వామి ప్రతిమను అందచేసి.. వినమ్ర సత్కారాన్ని అందించిన ఎంఎస్ రాజు.

# సోషల్ మీడియా సైకోలను వదలం

- సప్తసాగరాల ఆవల ఉన్నా ఈడ్చుకొస్తాం
- సీఎం, డిప్యూటీ సీఎం, హోం మంత్రులపై అసభ్య పోస్టులు
- సిగ్గు లేకుండా నేరస్థులను వెనకేసుకొస్తున్న జగన్‌రెడ్డి
- అక్రమ అరెస్ట్‌లంటూ మొసలి కన్నీరు
- ఐదేళ్ల అరాచకపాలన మరిచి విమర్శలా
- సోషల్ మీడియా పైశాచికత్వాన్ని ప్రక్షాళన చేస్తాం
- హోం మంత్రి అనిత ఉద్ఘాటన

అమరావతి (చైతన్యరథం): గత ఐదేళ్ల విధ్వంస పాలనలో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం పరువు తీసే విధంగా పాలన సాగించారని మండిపడ్డారు. రాజకీయ ముసుగులో వైసీపీ నేతలు అనేక దారుణాలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 5 నెలల కాలంలో ఏవేవో జరిగిపోయాయంటూ పులివెందుల ఎమ్మెల్యే జగన్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. సచివాలయంలోని పబ్లిసిటీ సెల్‌లో గురువారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో హోంమంత్రి అనిత మాట్లాడుతూ శాంతి, భద్రతల గురించి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయాలంటే, చేయండి.. మేం ఎదుర్కొంటాం..బాధ్యతగా సమాధానం ఇస్తాం. అంతే కానీ అసభ్యంగా పోస్టులు పెట్టే వారిని, క్రిమినల్స్‌ను వెనకేసుకు రావడమేంటి? మేమేదో వారిని అక్రమంగా అరెస్టు చేస్తున్నామంటూ జగన్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారు. జగన్ పాలనతో పోలిస్తే చంద్రబాబు హయాంలో 28శాతం నేరాలు తగ్గాయి. ఏ నేరం, ఘోరం జరిగినా ఓ వర్గం మీడియా గోతికాడ నక్కల్లా, శవాల దగ్గర రాబందుల్లా వాలి రచ్చ చేసేందుకు సిద్ధంగా ఉంటున్నారు. అత్యాచారం జరగలేదని పరీక్షలు జరిపిన వైద్యులు నిర్ధారించినా సహానాపై అత్యాచారమంటూ దుష్ప్రచారం చేశారు. పుంగనూరులో చిన్నారిపై సామూహిక అత్యాచారమని వార్త రాసి, టీవీలో ప్రసారం చేసి తర్వాత యూ ట్యూబ్‌లో లింక్ చేశారు. తిరుపతిలో పదవ తరగతి బాలికపైనా అత్యాచారం జరిగిందంటూ అసత్య ప్రచారం చేశారు. నిరాధార ఆరోపణలతో ప్రభుత్వం మీద బురదజల్లుతున్నారని మంత్రి అనిత ధ్వజమెత్తారు.

## ఉగ్రవాదం కంటే ప్రమాదకరం

పోలీసుల గురించి మీరా మాట్లాడేది? గత ఐదేళ్లలో పోలీస్ వ్యవస్థను నాశనం చేశారు. మీ హయాంలో పోలీసలను పోలీస్‌గా బతకనిచ్చారా? మా ప్రభుత్వంలో చట్టప్రకారం నడుచుకుంటున్న డీజీపీ, పోలీసులపై నిందలేస్తారా? తల్లి, చెల్లిపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టినా జగన్ స్పందించరు. ఇప్పటికీ జగన్ చెల్లెళ్లు షర్మిల, సునీతలపై నీచమైన పోస్టులు పెట్టి వైసీపీ బ్యాచ్ పైశాచిక ఆనందం పొందుతోంది. నీ సొంత చెల్లెలిపై నీవాళ్లే అసభ్యకరంగా పోస్టులు పెడితే స్పందించనపుడు చీకటి రోజు కాదా? హోంమంత్రినైన నాపైనే చెప్పుకోలేని కామెంట్లు, సంస్కారహీనమైన మాటలతో పోస్టులు పెడుతున్నారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే చేతులు కట్టుకుని కూర్చోవాలా? ఫేక్ అకౌంట్‌లతో ఎవరిమీదైనా ఎలాంటి పోస్టులైనా పెడతామంటే సప్తసముద్రాలు దాటివచ్చి పట్టుకుని తీరతాం. సోషల్ మీడియా పైశాచికత్వాన్ని ప్రక్షాళన చేస్తాం. మేం చేస్తున్న అరెస్టులు తప్పు కాదు..ఏది పడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోవాలా. సోషల్ మీడియాలో పెట్టే పోస్టులు, ప్రచారాన్ని ఉగ్రవాదుల కంటే ఎక్కువ సీరియస్‌గా తీసుకోవాలి. సీఎం, డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలో సోషల్ మీడియా కట్టడికి అవసరమైతే ప్రత్యేక చట్టం తెస్తామని మంత్రి అనిత స్పష్టం చేశారు.

## ఇప్పుడు ప్రజాస్వామ్యం గుర్తొచ్చిందా..

జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్లలో గంజాయికి అడ్డాగా మారింది. రాష్ట్రంలో విచ్చలవిడిగా డ్రగ్స్, గంజాయి సరఫరా జరిగింది. వైసీపీ రౌడీలు, గూండాలు, సైకోలతో మహిళల




గురించి నీచాతినీచంగా మాట్లాడించిన చరిత్ర జగన్‌ది. అలాంటి జగన్‌కు ఇప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకొచ్చిందా? ప్రజాస్వామ్యాన్ని గత ఐదేళ్లు ఖూనీ చేసినవారే నీతులు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో రిపోర్టు ప్రకారం వైఎస్‌ఆర్సీపీ పాలనలో 8గంటలకో అత్యాచారం, 2గంటలకో దాడి, చిన్నారులపై 10గంటలకో అఘాయిత్యం జరిగినట్లు తేలిందని మంత్రి అనిత వివరించారు.

## గత ఐదేళ్లలో అందరం బాధితులమే

జగన్ ప్రభుత్వ పాలనలో నేటి సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యేలు, నేను, నా కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులంతా బాధితులమే. రాజకీయంగా మహిళలు ప్రశ్నిస్తే వ్యక్తిగతమైన కామెంట్లతో, కుటుంబాలను కలిపి బూతులు తిడితే జగన్ రెడ్డి ఏం చేశారు? సోషల్ మీడియాలో ఒక పోస్టు షేర్ చేసినందుకు టీడీపీ నాయకులు గౌతు శిరీష, చింతకాయల విజయ్‌తో పాటు, రంగనాయకమ్మ వంటి సామాన్యురాలిని కూడా వేధించలేదా? ఎల్‌జీ పరిశ్రమకు సంబంధించి పోస్ట్ షేర్ చేసినందుకు 60 ఏళ్ల పైన వయసున్న మహిళని అర్ధరాత్రులు అరెస్ట్ చేసి ఎలా నరకం చూపించారో మరిచారా? జనసేన వీరమహిళ అరుణపై మీ పైశాచిక సోషల్ మీడియా చేసిన అరాచకాలు చెప్పాలంటే ఒక మహిళగా ఇబ్బందిపడుతున్నా. వరద బాధితుల గురించి నిలదీశాడనే నెపంతో గర్భవతి అయిన భార్యను హాస్పిటల్‌కు తీసుకువెళుతుంటే మధ్యలోనే రాజమండ్రికి చెందిన సంతోష్‌ను తీవ్రవాదిలా అరెస్ట్ చేసినప్పుడు ఏం చేశారు? గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానిపై నిరసన తెలిపినందుకు నిర్మల అనే మహిళను అరెస్ట్ చేయలేదా? గన్నవరం పార్టీ కార్యాలయంపై దాడి ఘటనలో సాయి కళ్యాణి అనే టీడీపీ నాయకురాలిని 21 రోజులు జైల్లో పెట్టినపుడు ఈ నీతులు గుర్తు రాలేదా? బబ్బూరు వెంగళరావు, అమరావతి మహిళా రైతులు సహా లక్షల మందిని అవమానించిన తీరు, సాగించిన దురాగతాలు మర్చిపోయారా? అమరావతి రైతులు దుర్గగుడిలో అమ్మ దర్శనానికి వెళ్తుంటే అడ్డుకుని ఆడబిడ్డలను పోలీసుల బూటు కాలితో తన్నించినప్పటి శోకమే పాపమై వైసీపీకి 11 సీట్లు వచ్చాయని ఇంకా అర్థం కాలేదా జగన్ రెడ్డీ అని మంత్రి అనిత దుయ్యబట్టారు.

### అవన్నీ చీకటి రోజులు కాదా..

వైసీపీ ప్రభుత్వంలోలాగా ప్రస్తుత పులివెందుల ఎమ్మెల్యే ఇంటి చుట్టూ తాళ్లు కట్టామా? కార్యాలయాలపై దాడి చేశామా? మీ పర్యటనలు, పరామర్శలను అడ్డుకోలేదే? వైసీపీ హయాంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం మీద దాడి చేయించలేదా? ఛలో ఆత్మకూరు అని మా అధినేత చంద్రబాబు పిలుపునిస్తే ఇంటికొచ్చి తాళ్లు కట్టి అడ్డుకున్నది మరిచారా? అమరావతి సందర్శనకు వెళ్లిన చంద్రబాబును అడ్డుకోవాలని బస్సుపై రాళ్లు విసిరేలా చేసి, నాటి డీజీపీతో భావప్రకటన స్వేచ్ఛంటూ చెప్పించలేదా? సీఎంగా జగన్ పర్యటనల సందర్భంగా పరదాలు కట్టి, చెట్లను కూలగొట్టి, నల్ల దుస్తులతో కూడా సభలకు రానీయని నాటి నీ పాలన ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయటం కాదా? అక్కను వేధించొద్దన్నందుకు నడిరోడ్డుపై 14 ఏళ్ల బాలుడని కనికరం లేకుండా అమర్ నాథ్‌ని పెట్రోల్ పోసి కాల్చేసినప్పుడు చీకటి రోజులు కాదా అని మంత్రి అనిత నిలదీశారు.

# 'గ్రేట్ విజనరీ ఆఫ్ ఇండియా' సీఎం చంద్రబాబు

- సాంకేతిక విప్లవానికి నాంది పలికిన మార్గదర్శి
- మంత్రి కందుల దుర్గేష్ ప్రశంసలు

అమరావతి (చైతన్యరథం): సాంకేతికపరమైన విప్లవానికి నాంది పలికి, నిరంతరం సంస్కరణల అభిలాషి అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు 'ది గ్రేట్ విజనరీ ఆఫ్ ఇండియా'గా పేరు తెచ్చుకున్నారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. గుంటూరు జిల్లా తాళ్లాయపాలెంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు విద్యుత్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమంలో గురువారం మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాకు తనను ఇంఛార్జ్ మంత్రిగా నియమించిన తర్వాత ఇది మొదటి అభివృద్ధి కార్యక్రమమన్నారు. అందునా అభివృద్ధికి చిరునామాగా నిలిచినటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న కార్యక్రమంలో పాల్గొనడం తనకు గర్వకారణంగా ఉందన్నారు. విద్యుత్ సంస్కరణల విషయంలో చంద్రబాబుది మొదటి నుంచి ప్రత్యేకమైన ముద్ర అని మంత్రి అన్నారు. సాధారణంగా ముఖ్యమంత్రులు రాజకీయపరమైన ఆలోచనలే చేస్తారు.. కానీ చంద్రబాబు రాజకీయాలకే పరిమితం కాకుండా అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్.. ఇప్పుడు విభజిత ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిపథంలో నడిపే ప్రణాళికలు రూపొందించి, వాటికి సాంకేతికతను జోడించి, ఫలితాలు సాధించిన




దార్శనికుడు అన్నారు. అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తే అది గృహావసరాలకు, పారిశ్రామికాభివృద్ధికి, వ్యవసాయాభివృద్ధికి ఉపయోగపడుతుందనేది సీఎం చంద్రబాబు ఆలోచన. ఈ విధమైన సంస్కరణలతో మొత్తం రాష్ట్రాభివృద్ధికి తొలి నుంచి సీఎం చంద్రబాబు ప్రత్యేకమైన కృషి చేస్తున్నారని కొనియాడారు.

## సరికొత్త మలుపు

రాజధాని ప్రాంతంలో ఇంతటి అద్భుతమైన కార్యక్రమం చేపట్టడం, ఇది ఇక్కడికే పరిమితం కాకుండా రాష్ట్రం మొత్తం మీద 18 ప్రాజెక్టులు.. వీటిలో 5 ప్రారంభోత్సవాలు, మిగతా 13 శంకుస్థాపనలు.. వెరసి రూ.5,407 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టడం ఆంధ్రప్రదేశ్ ప్రగతిలో సరికొత్త మలుపు అన్నారు. అధికారంలోకి వచ్చి 5 నెలలు మాత్రమే అయింది.. గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి వెళ్లిపోతే అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి, సహకరిస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇద్దరూ కలిసి రాష్ట్రాన్ని అద్భుతంగా ముందుకు తీసుకెళుతున్నారన్నారు. పెన్షన్ల పెంపు, రైతులకు బకాయిల చెల్లింపు, నిరుద్యోగులు కలలుకంటున్న మెగా డీఎస్సీ, ఉచిత గ్యాస్ సిలిండర్లు..ఈ విధంగా అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

## అందరికీ మార్గదర్శకం

చంద్రబాబు మాటలు, చూపించే దారి మాకందరికీ మార్గదర్శకం అని మంత్రి దుర్గేష్ అన్నారు.. రాజధాని అమరావతిని ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా, అత్యుత్తమ రాజధానిగా నిర్మించేందుకు ఆయన ఎంతో తపన పడుతున్నారన్నారు. 2014 నుంచి 2019 వరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని 2019లో ప్రభుత్వం మారిన తర్వాత రాజధాని విషయంలో ప్రతిష్టంభన ఏర్పడిందన్నారు. 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం భగవంతుడి ఆశీర్వాదమన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబుకు మద్దతుగా మనందరం నిలబడాల్సిన అవసరం ఉందని మంత్రి కందుల దుర్గేష్ పిలుపు ఇచ్చారు.

# గ్రామీణ వ్యవస్థ బలోపేతానికి పెద్దపీట

- పంచాయతీల నిధులను గత ప్రభుత్వం మాదిరి మళ్లించే ప్రసక్తే లేదు
- ఏ పంచాయతీ నిధులు అక్కడ అభివృద్ధికి వినియోగం
- త్వరలో పంచాయతీల ఖాతాలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.750 కోట్లు
- వాలంటీర్లను గత ప్రభుత్వం మోసం చేసింది
- పంచాయతీల సమస్యలు వినేందుకు ప్రతి నెలా సమావేశం
- పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘాల ప్రతినిధుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అమరావతి (చైతన్యరథం): పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామీణాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధిశాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచులసంఘం నాయకులతో ఉప ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. సంఘం సభ్యులు.. పంచాయతీలు ఎదుర్కొంటున్న పలుసమస్యలను పవన్ కళ్యాణ్ ముందుంచారు. ఈసందర్భంగా పవన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టాన్ని ఇష్టానుసారం నిర్వీర్యం చేసిందన్నారు. పంచాయతీల్లో స్వపరిపాలన, సుపరిపాలనకు చోటు లేకుండా చేసింది. ఆర్థిక విచ్చలవిడితనంతో పంచాయతీల పట్ల బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించారు.సర్పంచులకు విలువ లేకుండా చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చాయి. దీనిని సరిచేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం అవసరం. ఆయన అనుభవంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోంది. కూటమి ప్రభుత్వంలో గ్రామీణ వ్యవస్థ బలోపేతానికి పెద్ద పీట వేస్తున్నాం. ప్రస్తుతం ఉన్నది మొండి ప్రభుత్వం కాదు. ఇది అందరి మాట వినే ప్రభుత్వం. బలంగా ఉండాల్సిన చోట బలంగా ఉంటుంది. మెత్తగా ఉండాల్సిన చోట మెత్తగా ఉంటుందని పవన్ స్పష్టం చేశారు.

### సర్పంచ్‌ల డిమాండ్లు పరిష్కరిస్తాం

పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నాం. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటికే ముందుకు తీసుకువెళ్తున్నాము. సర్పంచుల నుంచి వచ్చిన డిమాండ్లలో మొదట కీలకమైన వాటిని పరిష్కరించుకుంటూ వెళ్తున్నాం. ఒకటికి పదిసార్లు చెప్పించుకునే పరిస్థితి లేకుండా చూస్తున్నాం. దేశంలోనే కేరళ పంచాయతీరాజ్ వ్యవస్థ బలమైనది. అక్కడ పని చేసిన ఐఏఎస్ అధికారి కృష్ణ తేజ అనుభవాన్ని వాడుకునేందుకు వీలుగా ఆయన్ని డిప్యుటేషన్ మీద ఇక్కడికి తీసుకువచ్చాం. శాఖలో అధికారులు అంతా పంచాయతీరాజ్ వ్యవస్థను బలంగా ముందుకు తీసుకువెళ్లాలన్న ఆకాంక్ష కలిగిన వారేనని పవన్ అన్నారు.

### పల్లె వనం ద్వారా పంచాయతీల ఆదాయం పెంపు

గ్రామాల్లో ఖాళీ స్థలాల్లో మొక్కలు పెంచేందుకు ఇప్పటికే పల్లెవనం కార్యక్రమానికి రూపకల్పన చేశాం. ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి పోషించేందుకు పల్లెవనం ప్రారంభించాము. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల ఆదాయం పెంచడంతో పాటు భూ ఉపరితల ఉష్ణోగ్రతలు తగ్గుతాయి. మన దేశ అవసరాలకు సరిపడా కలప మనమే పెంచుకోగలిగే విధానాన్ని రూపొందిస్తున్నాం. వెదురు పెంపకంతో పాటు బయో డీజిల్ తీసే మొక్కలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రతి పంచాయతీ కలప పెంచే లక్ష్యాలను నిర్దేశిస్తాం. దీంతో పంచాయతీల ఆదాయం పెరగడంతో పాటు పర్యావరణానికి ఉపయోగకరంగా ఉంటుందని పవన్ అన్నారు.

### ఖాతాలు ఫ్రీజ్ చేసే విధానం లేదు

గత ప్రభుత్వం 12,900 పంచాయతీలకు సంబంధించిన రూ. 8,629 కోట్ల నిధులను వివిధ మార్గాల్లో మళ్లించింది.వాటిని తిరిగి పంచాయతీ ఖాతాలకు జమ చేయాలని సర్పంచులు అడిగారు. ఈ అంశాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ దృష్టికి తీసుకువెళ్తాం. 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.750కోట్లు త్వరలోనే పంచాయతీల ఖాతాలకు జమ అవుతాయి. కూటమి ప్రభుత్వం పంచాయతీలకు వచ్చేనిధులను వేరే మార్గాలకు మళ్లించడం లేదు. ఏ పంచాయతీ నిధులు అక్కడే వినియోగం అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. ఇప్పటికే పంచాయతీల ఖాతాలు ఫ్రీజ్ చేసే పద్ధతిని తీసివేశాం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా గ్రామీణాభివృద్ధికి కట్టుబడి ఉన్నారు. గత ప్రభుత్వంలో కేంద్రం ఇచ్చిన నిధులు కూడా దారి మళ్లించేసుకున్నారు. పంచాయతీలకు రూపాయి కూడా ఇవ్వలేదు అని సర్పంచులు చెబుతున్నారు. గత పాలకులు తీసుకున్న నిర్ణయాలకు జవాబుదారీతనం లేదు. నిధులు ఇష్టారాజ్యంగా వాడేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి కేబినెట్‌లో చర్చిస్తామని పవన్ చెప్పారు.

### వాలంటీర్లను గత ప్రభుత్వం మోసం చేసింది

గ్రామ వాలంటీర్లు, సచివాలయాలు.. పంచాయతీలకు సమాంతర వ్యవస్థలా తయారయ్యాయని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులంతా ముక్తకంఠంతో చెబుతున్నారు. వాలంటీర్ వ్యవస్థ వేరు. సచివాలయ వ్యవస్థ వేరు. వాలంటీర్లకు మేలు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. జీతాలు పెంచుదామంటే జీవోలు ఎక్కడా కనబడడం లేదు.గతప్రభుత్వం వారిని మోసం చేసింది. వాళ్లు ఉద్యోగంలో ఉన్నట్లు రికార్డులు ఉంటే ఆ వ్యవస్థను రద్దు చేయవచ్చు. కానీ వాళ్లు అసలు వ్యవస్థలోనే లేరు. ఇదో సాంకేతిక సమస్య. సర్పంచులు, స్థానిక సంస్థల ప్రతినిధుల గౌరవ వేతనం పెంచే అంశం పరిశీలనలో ఉందని పవన్ తెలిపారు.

### ప్రభావవంతంగా గ్రామసభలు

గ్రామ సభలు ఇంకా ప్రభావవంతంగా నిర్వహించాలి. తూతూ మంత్రంగా కాకుండా గ్రామ ప్రజలందరు అందులో భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలి. సర్పంచుల సహకారం కూడా ఉంటే పల్లెల్లో అభివృద్ధిని మరింత ప్రభావవంతంగా ముందుకు తీసుకువెళ్తాము. రాజకీయ అంశాలు పక్కన పెట్టి ఎన్నికైన సర్పంచులకు గౌరవ స్థానం ఇవ్వడంతోపాటు ప్రథమ పౌరులుగా గుర్తించే అంశాన్ని పార్టీలకు అతీతంగా ముందుకు తీసుకువెళ్తున్నామని పవన్ చెప్పారు.

ఇసుక, మైనింగ్ సీనరేజ్‌లో పంచాయతీలకు రావాల్సిన వాటాల విషయంలో ఇబ్బందులు ఉన్నాయి. క్వారీల్లో పేలుళ్లవల్ల జరిగే నష్టానికి పరిహారం ఇవ్వాలి. మైనింగ్ సీనరేజ్‌లో పంచాయతీల వాటా పంచాయతీలకు ఇప్పించేలా కృషి చేస్తాం. గత ప్రభుత్వం ఎంత మేర బకాయిలు ఉందో వివరాలు తీసుకోవాల్సి ఉంది. ఆర్థిక పరమైన డిమాండ్లు ఆర్థికశాఖ కార్యదర్శితో చర్చిస్తాము. గత ప్రభుత్వ హయాంలో నరేగా పనుల్లో భారీగా అవకతవకలు ఉన్నట్లు మా దృష్టికి వచ్చింది. నిధుల్లో 60శాతం మెటీరియల్ కాంపొనెంట్‌కు,40శాతం కూలీల వేతనాల కింద ఇస్తున్నారు. అయితే పనికి రాకుండా మస్తర్లు పెట్టేస్తున్నారు. ఈసమస్యకు శాశ్వత పరిష్కారం చూడాలి. సోషల్ ఆడిట్ బలంగా తీసుకు వెళ్లేందుకు ఉన్నతస్థాయి పోలీసు అధికారిని నియమించాము. జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణ ఉండేలా ఫీల్డు విజిట్లు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలుఇస్తున్నాం.పల్లె పండుగ పనులు జనవరి నాటికి పూర్తి కావాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాం. పంచాయతీల్లో సమస్యలపై చర్చించేందుకు నెలకి ఒకసారి సమావేశం ఏర్పాటు చేసుకుందామని పవన్ అన్నారు. ఈసమావేశంలో శాసన మండలి సభ్యుడు పిడుగు హరిప్రసాద్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ, మాజీ ఎమ్మెల్సీ,పంచాయతీరాజ్ ఛాంబర్ గౌరవాధ్యక్షుడు వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్, సర్పంచుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# విజయనగర అభివృద్ధితో జన్మ సార్థకం కావాలి

### ఎంపీ అప్పలనాయుడిని ఆశీర్వదించిన సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): పార్లమెంట్ నియోజకవర్గమైన విజయనగరాన్ని అభివృద్ధి చేసి జన్మ సార్థకం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. ఎంపీ అప్పలనాయుడిని ఆశీర్వదించారు. విజయనగరం ఎంపీ, ఐటీ అండ్ కమ్యూనికేషన్ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు పుట్టినరోజు సందర్భంగా సీఎం చంద్రబాబును గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆశీర్వాదం తీసుకుని.. భద్రాచలం సీతారామస్వామి సన్నిధి నుంచి ప్రత్యేకంగా తెచ్చిన ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంలో సీఎం చంద్రబాబు భద్రాచలం ప్రత్యేకతను గుర్తు చేసుకున్నారు.

ఈ సందర్భంగా చంద్రబాబు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ.. రాజకీయ జీవితంలో మరెన్నో గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎంపీ అప్పలనాయుడు కృషి, నిబద్ధతను కొనియాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధిలో కీలకపాత్ర వహించాలన్నారు. ప్రజాసేవలో తనదైన ముద్రవేస్తూ, సమాజ శ్రేయస్సుకు పనిచేస్తున్న ఎంపీ అప్పలనాయుడు పట్టుదలను సీఎం ప్రశంసించారు. సీఎం చంద్రబాబు ఎంపీ అప్పలనాయుడు కుటుంబంతో స్నేహపూర్వక సంభాషణ జరిపారు. ఎంపీ అప్పలనాయుడు కుమార్తె విద్యాభ్యాసం గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఆమెకు చదువుపై ఉన్న ఆసక్తిని గుర్తించి, జీవితంలో అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఎంపీ అప్పలనాయుడు ధన్యవాదాలు తెలిపారు.

### ప్రజలు, ప్రతిపక్షాలపై నాడు 6 వేలకుపైగా అక్రమ కేసులు

# 2,500పైగా హత్యలతో జగన్‌రెడ్డి టెర్రరిస్టు పాలన

### ఈ ఘోరాలు, నేరాలకు నీ గంజాయి, డ్రగ్స్, విషపూరిత మద్యం కారణం కాదా?

**జగన్ పాలనలో అత్యాచారాలు, హత్యలు కొన్ని**



అమరావతి (చైతన్య రథం):
రాజమండ్రిలో 16 ఏళ్ల బాలికపై ఏడుగురు యువకులు 4 రోజులు అత్యాచారం.
తాడేపల్లి ప్యాలెస్ పక్కనే ఎస్సీ యువతిపై కాబోయే భర్త ఎదుటే గ్యాంగ్ రేప్.
జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో దళిత మహిళ నాగమ్మపై అత్యాచారం, హత్య.
పల్నాడు జిల్లా శివాపురంలో ఎస్టీ మహిళని ట్రాక్టర్‌తో తొక్కించిన వైసీపీ నేత.
గుంటూరు జిల్లా పెదకాకానిలో స్వాతంత్ర్య దినోత్సవాన దళిత విద్యార్థిని రమ్య గొంతు కోసి చంపిన వైసీపీ సానుభూతిపరుడు.
ప్రకాశం జిల్లా ఒంగోలు పరిధిలో దివ్యాంగురాలిని సజీవ దహనం చేసిన వాలంటీర్.
అంతర్జాతీయ దినోత్సవాన నెల్లూరు జిల్లాలో విదేశీ యువతిపై వైసీపీ కార్యకర్త అత్యాచారయత్నం.
విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో మానసిక దివ్యాంగురాలిని 30 గంటలు నిర్బంధించి అత్యాచారం.
కడప జిల్లాలో మైదుకూరు పరిధిలో బీసీ యువతిపై అత్యాచారం.
పలమనేరులో మిస్బా ఆత్మహత్యకు కారణమైన వైసీపీ కార్యకర్త.

**నాడు జగన్ ప్రభుత్వం నేరస్తుల్ని కాపాడింది. బాధితులకు మొండిచేయి చూపించింది.**
**నేటి చంద్రబాబు ప్రభుత్వం నేరస్తుల్ని తక్షణం అరెస్ట్ చేసింది. బాధితులకు న్యాయం చేసి, రూ.10 లక్షలు ఆర్థిక సహాయం అందించింది.**

# దొంగలుగా మారిన వైసీపీ పటాలం

- రూ. 20 లక్షల గార్మెంట్ సామాగ్రి గల్లంతు
- వైసీపీ మూకల అరాచకాలపై ఫిర్యాదుల వెల్లువ
- భూ సమస్యలు పరిష్కరించాలంటూ బాధితుల విన్నపం
- అర్జీలు స్వీకరించి పరిష్కారానికి కృషి చేసిన నేతలు



అమరావతి (చైతన్యరథం): స్థానిక భవానీ నగర్‌కు చెందిన ఎస్. అజీమ్ బాషా ఆరోపించారు. దొంగతనంగా తన ఫ్యాక్టరీలోకి ప్రవేశించి రూ. 20 లక్షలు విలువ చేసే గార్మెంట్ తయారీ సామాగ్రిని వైసీపీ సానుకూల పరులు కాజేశారని వాపోయాడు. వారిపై నాడు పోలీస్ స్టేషన్ లో కేసు పెడితే పట్టించుకోలేదన్నాడు. వారికి వైసీపీ నేతలు మద్దతు ఉండడంతో కేసును తీసుకోవడానికి పోలీసులు నిరాకరించారని ఫిర్యాదు చేశాడు. దాంతో తాను అప్పులు తెచ్చి కొన్న సామానుకు డబ్బులు కట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశాడు. తన సామాన్లు దొంగిలించిన కె. విజయారెడ్డి, కె. మునిరత్నంరెడ్డి, కె. మునీంద్రారెడ్డిల పై చర్యలు తీసుకుని తనకు రావాల్సిన డబ్బులు తిరిగిని ఇప్పించాలని వేడుకున్నాడు.

మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో నేతలు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, మాజీ శాసనమండలి చైర్మన్ ఎమ్ఏ షరీఫ్, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు రిష్యంత్‌లకు పలువురు బాధితులు తమ గోడు వెళ్ళబోసుకుంటూ వినతి పత్రాలు అందజేశారు. దీనిపై నేతలు స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

### వైసీపీ నేతలతో అధికారుల కుమ్మక్కు

తన భర్త ద్వారా తనకు సంక్రమించిన భూమికి తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నా.. వైసీపీ నేతలతో అధికారులు కుమ్మక్కై తన భూమికి 1బి అడంగల్ రాకుండా అడ్డుకున్నారని..కడప జిల్లా చక్రాయపేట మండలం చిలేకాంపల్లె గ్రామానికి చెందిన చంద్రమ్మ ఫిర్యాదు చేసింది. తనకు న్యాయం చేయాలని వేడుకుంది.

### దొంగ పత్రాలతో దందా
### వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలి

నూజివీడు: తమ ఆధీనంలో ఉంది పన్ను కడుతున్న భూమికి వైసీపీ నేతలు పొట్లూరి సత్యనారాయణ, చల్లారి శివనాగ మల్లేశ్వరరావు, చల్లారి వీరరాఘవులు, రాజులపాటి ముసలయ్యలు దొంగకా పత్రాలు సృష్టించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఏలూరు జిల్లా నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన చల్లారి సత్యనారాయణ ఆరోపించాడు. తమను భూమిలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు.

### టీడీపీ కార్యకర్తనని ఇబ్బంది పెట్టారు

వరదయ్యపాలెం : తాను టీడీపీ ర్తను కావడంతో గత వైసీపీ ప్రభుత్వంలో చాలా ఇబ్బందులకు గురి చేశారని సీఎస్. రాజేంద్ర నాయుడు వాపోయాడు. 2014-19 టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధి పనుల్లో భాగంగా తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం చిన్నపాండూరు గ్రామ పంచాయతీ అరలిగుంటలో ప్రభుత్వం మంజూరు చేసిన పనులు చేపట్టి పూర్తి చేశానన్నారు. వైసీపీ అధికారంలోకి రావడంతో తాను చేయించిన పనులకు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టానన్నారు. వాటిని విడుదల చేసి తనను ఆదుకోవాలని నాయుడు వేడుకున్నాడు.

గుంటూరు హ్యాపీ ఫీచర్ మల్టీ పర్పస్ కోపరేటీవ్ సొసైటీ తనను మోసం చేసిందని తెనాలికి చెందిన యార్లగడ్డ వెంకటెశ్వర్లు ఆరోపించారు. గుంటూరు రీజనల్ ఆఫీసులో తాను రిటైర్డ్ అయిన డబ్బులు రూ. 6,20,000 లు దాచుకుంటే అక్కడి అధికారులు స్వాహా చేసి తమకు తెలియదని చెబుతున్నారని ఫిర్యాదు చేశాడు. తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించి సాయం చేయాలని వేడుకున్నాడు.



### సొసైటీ సభ్యుడి భూమి కబ్జా

తమ తండ్రికి రెవెన్యూ కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ వారు కేటాయించిన భూమి అన్యాక్రాంతం అయ్యిందని ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన మహ్మద్ లియాకత్ అలీ ఫిర్యాదు చేశాడు. అందులో అక్రమ నిర్మాణాలు చేపట్టారని పేర్కొన్నాడు. అక్రమ నిర్మాణాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరాడు.















వచ్చే ఎన్నికల నాటికి వైసీపీ గల్లంతే

# ప్రెస్‌మీట్ కాదది జగన్ డ్రామా!

- వైసీపీ పాలనలో అంతులేని దారుణాలు మహిళలపై అత్యాచారాలు, అమానుష చర్యలు
- కూటమి ప్రభుత్వం వచ్చాక అరాచకాలను అరికట్టాం
- ఓర్వలేకే వైసీపీ సోషల్ మీడియాలో నీచమైన రాతలు
- మహిళల శీలహననం చేస్తూ పోస్ట్‌లు
- ఇలాంటి ఘోరాలపై చర్యలు కాకుండా జగన్‌లా ముద్దులు పెట్టాలా?
- వర్రా రవీంద్రారెడ్డి లాంటి పిచ్చిమూకల పాలకుడు జగన్
- **SEEDAP చైర్మన్ దీపక్ రెడ్డి ధ్వజం**



అమరావతి (చైతన్యరథం) : సొంత తల్లి, చెల్లిపై కూడా రోత రాతలు రాయించిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని అని **SEEDAP** చైర్మన్ దీపక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తన పాలనలో అంతులేని అరాచకాలకు పాల్పడిన జగన్ ధోరణి వల్ల వచ్చే ఎన్నికల నాటికి వైసీపీ గల్లంతవుతుందని స్పష్టం చేశారు. పచ్చి బూతులతో సోషల్ మీడియా వేదికగా సైకో చేష్టలకు పాల్పడుతున్నారన్నారు. మహిళ అనే ఇంగితం లేని జగన్ హోంమంత్రిపైనే వల్గర్ పోస్టులు పెట్టిస్తున్నారని విరుచుకు పడ్డారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుమార్తెలను సోషల్ మీడియాలో ఏడ్పించిన నీచుడు జగన్ అన్నారు. సోషల్ మీడియాలో చెలరేగి పోతున్న పిల్ల పిశాచాలను అరెస్ట్ చేస్తుంటే జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారని ఎద్దేవా చేశారు. జగన్ వికృత చేష్టను సహించలేక అందరూ పారిపోతున్నారని అన్నారు. అందుకే జమిలీ మంత్రం చదువుతున్నాడని పేర్కొన్నారు.మీడియా ముందుకు వచ్చి డ్రామాలు ఆడితు ఎవరూ నమ్మరన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలకు ప్రజాస్వామ్యంపై నమ్మకం, దమ్ము ఉంటే వచ్చే అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని సవాలు చేశారు. మహిళల శీల హననం చేస్తూ వైసీపీ పిచ్చి మూకలు సోషల్ మీడియాలో పిచ్చి పోస్ట్ లు పెడుతుంటే అరెస్ట్ చేయకుండా జగన్ రెడ్డిలా ముద్దులు పెడుతూ.. కూర్చోవాలా అని ప్రశ్నించారు. ఆడబిడ్డలపై అత్యాచారాలు, దాడులకు జగన్ రెడ్డి గంజాయి వ్యాపారమే కారణమన్నారు. హోంమంత్రి అనితపై అశ్లీల పోస్టులు పెట్టింది వాస్తవం కాదా అని నిలదీశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమార్తెలను సోషల్ మీడియాలో ఏడ్పించిన ఘాతుకాన్ని జగన్ కాదన గలడా అన్నారు. ముఖ్యమంత్రి సతీమణి భువనమ్మపై నాడు అసెంబ్లీలో నిందలు వేయించి రాక్షసానందం పొందినది నీచుడు జగన్ అని విరుచుకు పడ్డారు. వైసీపీ పాలనలో ప్రతి 8 గంటలకు ఒక రేప్, ప్రతి గంటకు ఇద్దరు మహిళలపై లైంగిక దాడులు జరిగాయన్నారు. ఇన్ని తప్పులు పెట్టుకుని అమాయ చక్రవర్తిలా ప్రెస్ మీట్ లు పెడుతున్న జగన్ రెడ్డికి సిగ్గు లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలపై నేరాలు 25% తగ్గాయని క్రైమ్ రికార్డులు స్పష్టం చేస్తున్నాయన్నారు. జగన్ చేసేవన్నిఆరోపణలు మాత్రమే అన్నారు. తాడేపల్లి ప్యాలెస్ పక్కనే దళిత యువతిపై గ్యాంగ్ రేప్ జరిగితే పరామర్శించని జగన్ నేడు అత్యాచారాలపై మాట్లాడటం రాక్షసులు రామాయణం రాసినట్లు ఉందన్నారు. జగర్ పాలనలో చిన్నారులు, మహిళలు, వికలాంగులు, వృద్ధులపై కూడా అత్యాచారాలు జరిగాయన్నారు. వీటిగురించి జగన్ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.

తాగునీరు అడిగితే మహిళను ట్రాక్టర్‌తో తొక్కించిన జగన్ అరాచకానికి నిదర్శనమన్నారు. పులివెందుల్లో దళిత మహిళ నాగమ్మను హతమారిస్తే ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. పరామర్శకు వెళ్లిన మహిళా నేత అనితపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు ఎందుకు పెట్టారన్నారు. పలమనేరులో మిస్బా ఆత్మహత్యకు కారణమైన వైసీపీ నేతపై చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు. అత్యాచారాలకు గురైన కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోక పోగా నేరస్థుల్ని కాపాడిన నీచ చరిత్ర సొంతం చేసుకున్న జగన్‌కు ప్రజలు గుణపాఠం చెప్పినా బుద్ధి రాలేదన్నారు. అత్యాచార నేరస్థులకు టీడీపీ ప్రభుత్వం కఠిన శిక్షలు విధిస్తోందని అన్నారు. బాధితులకు ఎన్నడూ లేని విధంగా వెంటనే నేరుగా రూ. 10 లక్షల ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు..

మహిళలపై సోషల్ మీడియా వేదికగా రాయలేని భాషలో పోస్టులు పెడుతున్న వైసీపీ కాలకేయులను పెంచి పోషిస్తున్న జగన్‌కు మహిళల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఆర్థిక నేరగాళ్ల నుంచి ఆకు రౌడీల వరకూ రాజకీయ పునరావాసం కల్పించి రాష్ట్రాన్ని అత్యాచారాంధ్రగా మార్చిన జగన్ ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ ఐదేళ్ల విధ్వంస పాలనలో ఆడబిడ్డలపై 2 లక్షలకు పైగా అత్యాచారాలు, హత్యలు, లైంగిక దాడులు జరిగాయన్నారు. దోషుల్లో ఒక్కరిపైనా అయినా చర్యలు తీసుకోని జగన్ ఏం మొహం పెట్టుకుని మాట్లాడుతున్నాడని నిలదీశారు. జగన్ అసమర్థ పాలనలో దేశవ్యాప్తంగా మహిళలపై జరిగిన నేరాల్లో 3 వంతు ఏపీలోనే జరిగాయి. ప్రతి 8 గంటలకు ఒక రేప్ , ప్రతి గంటకు ఇద్దరు మహిళల పై దాడులు, ప్రతి 3 గంటలకు దళితులపై దాడి, 10 గంటలకు ఒక హత్య జరిగిందన్నారు. మరి వాటికేం సమాధానం చెప్పగలవా అని ప్రశ్నించారు. కన్న తల్లి, చెల్లెళ్లపై కూడా సోషల్ మీడియాలో రోత పోస్టులు పెట్టించడయ జగన్ నీచ ధోరణికి నిదర్శనమని పేర్కొన్నారు. పిన్నమ్మ తాళి తెంచిన వాడికి రక్షణ కల్పించిన జగన్ పాలనలో తమకు రక్షణ లేదని చెల్లెళ్లు సునీత, షర్మిల వేడుకునే పరిస్థితి కల్పించాడన్నారు. నాసిరకం మద్యంతో 30 వేల మంది ప్రాణాలు బలితీసు కున్నాడన్నారు. మహిళల మాంగల్యాలు మంటగలిపేశాడన్నారు.

మహిళలపై, చిన్నారులపై అఘాయిత్యాల పాపం జగన్ రెడ్డిదేనన్నారు. జగన్ పెంచి పోషించిన గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యం వల్లే ఆడ బిడ్డలకు ఈ దుస్థితి దాపురించిందన్నారు. అన్న ఎన్టీఆర్ కూతురిని అసెంబ్లీ సాక్షిగా అసభ్యంగా మాట్లాడి యావత్ మహిళా జాతిని అవమానించిన కొడాలి నాని, వల్లభనేని వంశీలపై కనీసం చర్యలు తీసుకోకపోగా వాళ్ల బూతులు వింటూ జగన్ రెడ్డి రాక్షసానందం పొందాడన్నారు.జగన్ టెర్రరిస్ట్ పాలనను ప్రశ్నించిన ప్రజలు, ప్రతిపక్షాలపై 6 వేలకు పైగా అక్రమ కేసులు పెట్టాడన్నారు. 2,500 మందిని పొట్టనపెట్టుకున్నావ్. అమరావతి రైతులపై 2,526 అక్రమ కేసులు పెట్టాడన్నారు. 270మందిని బలితీసుకున్నాడన్నారు. చంద్రబాబు నాయకత్వంలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై సిట్ వేసి ఉక్కుపాదంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి నిందితులను వెంటనే శిక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇవన్నీ చూసి ఓర్వలేక అవినీతి సాక్షి, సోషల్ మీడియా వేదికగా వైసీపీ కాలకేయులతో వికృత ప్రచారం చేయిస్తున్నాడన్నారు. మహిళలను కించపరుస్తున్న వారిపై చర్యలు తీసుకోకూడదా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డల జీవితాలను చిదిమేస్తున్న మృగాళ్లను జగన్ తమ పాలనలో పాలనలో అచ్చోసి వదిలేశాడన్నారు. మహిళా భద్రతకే తొలి ప్రాధాన్యం ఇసామన్నారు. ఇటీవల తిరుపతిలో మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనలో నిందితుణ్ణి గంటల వ్యవధిలోనే అరెస్ట్ చేశామని గుర్తు చేశారు. బాధిత కుటుంబాన్ని హోంమంత్రి స్వయంగా పరామర్శించి రూ. 10 లక్షలు ఆర్థిక సాయం అందించారన్నారు. అనకాపల్లి జిల్లాలో బాలిక హత్య ఘటనలో నిందితుణ్ణి పట్టుకోవడానికి 20 ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేయడంతో శిక్షిస్తారనే భయంతో నిందితుడు ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. చీరాలలో యువతిపై అత్యాచారం, హత్య ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు డీజీపీతో స్వయంగా మాట్లాడటమే కాకుండా హోంమంత్రిని చీరాల పంపించారన్నారు. 48 గంటల్లో నిందితులను అరెస్ట్ చేశారన్నారు. పుంగనూరులో మృతి చెందిన అస్పియా ను వెతకడం కోసం 12 పోలీస్ బృందాలు, రెండు డాగ్ స్క్వాడ్‌లు నాలుగు రోజుల పాటు గాలించాయన్నారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారన్నారు. ఈ ఘటనలో హోమ్ మంత్రితో కూడిన ముగ్గురు మంత్రుల బృందం బాధిత కుటుంబాన్ని పరామర్శించిందన్నారు. ముఖ్యమంత్రి బాధిత చిన్నారి తండ్రితో ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారన్నారు. సత్య సాయి జిల్లాలో జరిగిన అత్తా, కోడళ్ల అత్యాచార ఘటనలో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశామన్నారు. బద్వేల్ లో ఇంటర్ విద్యార్థిని హత్య ఘటనలో నిందితుడు విగ్నేష్ ని 24 గంటల్లోనే అరెస్ట్ చేశామన్నారు.

### మహిళల భద్రతపై సీఎం ప్రత్యేక దృష్టి

ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టారని వివరించారు. ఘటనలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి నిర్ణీత సమయంలోనే నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడానికి ఆదేశాలిస్తున్నారని వివరించారు. కానీ జగన్ రెడ్డి సహా వైసీపీ కాలకేయులు మహిళలకు భద్రత లేదన్నట్లు అబద్ధపు ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలు వైసీపీ అరాచక పాలనను ఛీ కొట్టినా జగన్‌కు ఇంకా సిగ్గురాలేదా అన్నారు. రాజకీయ లబ్ధి కోసం సోషల్ మీడియా వేదికగా మహిళలపై నీచపు రాతలు రాయించడానికి జగన్ సిగ్గు పడడం లేదన్నారు. ఇకనైనా బుద్ధి తెచ్చుకోకపోతే రాష్ట్ర మహిళలు చీపుర్లతో సన్మానం చేసే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ఇలానే ఉంటే వైసీపీ పార్టీ అనేది వచ్చే ఎలక్షన్ నాటికి కనుమరుగవుతుందని స్పష్టం చేశారు. ఒక్క ఛాన్స్ పేరుతో గతంలో ప్రజలను నమ్మించి.. రాష్ట్రాన్ని 25 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లాడన్నారు. వైసీపీ నుండి ఎవరూ బయటకు పారిపోకూడదనే ఇప్పుడు జమిలి మంత్రం జపిస్తున్నాడన్నారు. ఐదు సంవత్సరాలు అధికారం ఇస్తే పట్టించుకోకుండా ఇప్పుడు గుడ్ బుక్ పెట్టి గుర్తు పెట్టుకుంటామంటే తమ పార్టీ నేతలే నమ్మరన్నారు.

# వాషింగ్ టన్ డీసీలోని బ్రూక్స్‌విక్ క్రాసింగ్‌లో ఘనంగా దీపావళి వేడుకలు

*- ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు*

*అమెరికా (చైతన్యరథం): బ్రూక్స్‌విక్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు సాంప్రదాయాలు ఉట్టిపడేలా పెద్దఎత్తున దీపాలు వెలిగించి ఆ ప్రాంతమంతా దీపకాంతులు వెదజల్లేలా అలంకరించారు. ముఖ్యంగా మహిళలు నూతన వస్త్రాలు ధరించి కాలుష్య రహితమైన దీపావళి టపాసులు కాలుస్తూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు బాగా ఆకట్టుకున్నాయి. తెలుగు రాష్ట్రాలలో పండుగలను తలపించేలా అమెరికాలో దీపావళి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కిశోర్ కంచర్ల మాట్లాడుతూ... తెలుగువారందరూ ఒకచోటికి చేరి అన్ని పండుగలు సాంప్రదాయబద్ధంగా జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కిశోర్ కంచర్ల , అరవింద యడ్లపాటి సమన్వయపరిచారు. ఈ కార్యక్రమంలో రాజేష్ కొల్లి, రూపేష్ చౌదరి కోనేరు, రమేష్ గరికపాటి, మురళీకృష్ణ ఇంటూరి, వాసు తదితరులు పాల్గొన్నారు.*





# రాష్ట్రంలో ఉన్నది ప్రజల ప్రభుత్వం

- వారి ఆలోచనలు, అవసరాలకు అనుగుణంగా పాలన
- గతంలో పథకాల పేరుతో అందరినీ మోసగించిన జగన్ రెడ్డి
- నేడు విద్యా, వైద్యంతోపాటు రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు
- దేశంలోనే డ్రోన్‌ల తయారీ హబ్‌గా ఏపీ
- కర్నూలు తయారీ కేంద్రంతో ప్రత్యక్షంగా పరోక్షంగా 35 వేల మందికి ఉద్యోగాలు
- పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రి
- ఆ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు
- గుర్తించిన 311 పరిశ్రమలకు ఏపీఐఐసీ ద్వారా భూములను కేటాయింపు
- నిర్ణయించిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం
- రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టించి యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన
- సీఎం చంద్రబాబు, పవన్, లోకేష్ బాబుల లక్ష్యం
- తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

అమరావతి (చైతన్యరథం) : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోందని, ప్రజల ఆలోచనలు వారి అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని గత ప్రభుత్వం ఉత్తుత్తి పథకాలతో ప్రజలను మోసం చేయడం తప్పా ప్రజలకు చేసిన మేలు ఒక్కటి లేదని తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యం పరిఢవిల్లే విధంగా పాలిస్తుందన్నారు. ఇది మంచి ప్రభుత్వమని జనం అంటున్నారన్నారు. ప్రజల ఆలోచనలు, అవసరాలు అర్థం చేసుకుని వారి ఆకాంక్షలను నెరవేర్చడం వల్లే వారిలో అలాంటి భావన కలుగుతోందని అన్నారు. జగన్ రెడ్డి ల్యాండ్ గ్రాబింగ్ చట్టం తీసుకు వచ్చి ప్రజల ఆస్తులకు భూములకు ఏమాత్రం రక్షణ లేకుండా చేశాడు. ప్రజల ఆస్తులు దోచుకోవాలని చూశారన్నారు. దానిని రద్దు చేసిన కూటమి ప్రభుత్వం భూ కబ్జా దారులపై కఠిన చర్యలు తీసుకునేలా కొత్త చట్టం తీసుకు వచ్చిందన్నారు.

విద్యాదీవెన, వసతిదీవెన, ఫీజురీయింబర్స్‌మెంట్ అమ్మఒడి, జగనన్న గోరుముద్ద పథకాలతో జగన్ విద్యార్థులను మోసం చేశాడన్నారు. అంబేద్కర్ విదేశీవిద్యకు పేరుమార్చి అంబేద్కర్ ను అవమానించిచాడన్నారు. జగన్ పాలనలో వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయన్నారు. రాష్ట్రం ప్రజలు అధోగతి పట్టి అంధకారంలో కూరుకుపోయారన్నారు.

**డాక్టర్ సర్వేపల్లి పేరుతో విద్యామిత్ర పథకం**

రానున్న విద్యాసంవత్సరంలో దాదాపు 35 లక్షల పైగా ఉన్న విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యామిత్ర పథకంతో ప్రోత్సహించేందుకు ప్రణాళిక సిద్ధమవుతోందని వెల్లడించారు. విద్యార్థులకు కిట్లు అందిస్తామన్నారు. దీనికి రూ. 953.71 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్ కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుందని చెప్పారు.

**డ్రోన్ రంగానికి పెద్దపీట**

సాంకేతిక విప్లవాన్ని అందిపుచ్చుకుని డ్రోన్ తయారీ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ ఏపీని హబ్‌గా మార్చబోతున్నామని శ్రీనివాసరెడ్డి చెప్పారు. కర్నూలు జిల్లాలో రూ. వెయ్యి కోట్లతో డ్రోన్ తయారీ కేంద్రం నెలకొల్పుతున్నామని వెల్లడించారు. ప్రత్యక్షంగా పదివేల మంది పరోక్షంగా 25 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయన్నారు. గత వైసీపీ పాలనలో జగన్ రెడ్డి చేతగాని నిర్ణయాలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. ఇటీవల సంభవించిన ఉపద్రవం వల్ల విజయవాడ నీట మునిగి అతలాకుతల మయిందన్నారు. ఈ పరిస్థితుల్లో డ్రోన్లు అమోఘమైన సేవలు అందించాయన్నారు.

**వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత**

పిఠాపురం ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చబోతున్నామని




చెప్పారు. కొత్తగా పలువురికి వైద్య రంగంలో ఉద్యోగాలు కల్పించబోతున్నామని చెప్పారు. ఆ రాష్ట్రంలో వైద్యరంగంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రజలందరికి మెరుగైన వైద్యసేవలను అందించేందుకు కృషి చేస్తోందన్నారు.

**పారిశ్రామికరంగం పరుగులు**

పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపించేందుకు ఇప్పటికే గుర్తించిన 311 పరిశ్రమలకు ఏపీఐఐసీ ద్వారా భూములను కేటాయించేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకుందని చెప్పారు. 8,352.69 చదరపుకిలోమీటర్ల వైశాల్యంలో సీఆర్డీఏ పరిధిని విస్తరించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డుతో విజయవాడకు మహర్దశ పడుతుందని చెప్పారు. 189 కిలోమీటర్ల మేర అమరావతి అవుటర్ రింగ్ రోడ్ తో పాటు విజయవాడ చుట్టూ ఏర్పడే రహదారులు మణిహారంలా ఉంటాయని వివరించారు. రాష్ట్ర ప్రజలకు ఏది మేలు చేస్తుందో వాటిపైనే కూటమి ప్రభుత్వం నిరంతరం ఆలోచన చేసి అమలు చేస్తుందని చెప్పారు. 2014 – 19 లో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు టీడీపీ మద్దతుదారులనే నెపంతో వైసీపీ ప్రభుత్వం బిల్లులు ఆపేసిందని దీనితో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఆ బిల్లులు చెల్లించి వారిని ఆదుకుందని చెప్పారు.

# విజయసాయిరెడ్డి ఓ చిత్తకార్తె కుక్క

- శాంతితో డీల్ కుదిరిందా? మళ్లీ మొరగడం మొదలుపెట్టావు
- నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే .. నీకు తగిన బుద్ధి చెబుతాం
- టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న హెచ్చరిక



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ ఎంపీ విజయ సాయిరెడ్డిపై టీడీపీ నేత బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విజయసాయిని చిత్తకార్తి కుక్కతో పోల్చుతూ మండిపడ్డారు. కూటమిలో చిచ్చు పెట్టాలని శకునిలా తాపత్రయపడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. గురువారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో బుద్దా వెంకన్న మాట్లుడతూ ఉత్తరాంధ్ర 34 సీట్లలో 32 సీట్లు కూటమి అభ్యర్థులు గెలిచారని.. జగన్‌కు పాఠాలు నేర్పే ఆర్థిక నేరస్తుడు విజయసాయి వల్ల వైసీపీ రెండు సీట్లకే పరిమితం అయ్యిందన్నారు. శాంతి వ్యవహారంలో ఫ్రెస్టేషన్‌లో ఉన్నాడని తామూ వదిలేశామని.. శాంతితో డీల్ కుదిరి ఉంటుందని.. అందుకే ఇప్పుడు నోరు పారేసుకుంటున్నారని విమర్శించారు. మీడియాలో ఉన్న చీఫ్ రిపోర్టర్లను కూడా ఇష్టం వచ్చినట్లు దూషించిన సంస్కారహీనుడన్నారు. కనీస జ్ఞానం లేని చదువుకున్న మూర్ఖుడు విజయసాయిరెడ్డి అంటూ విరుచుకుపడ్డారు. "శాంతి భర్త నీ మీద చేసిన వ్యాఖ్యలకు ఏం సమాధానం చెబుతావు. ఆయన చెప్పిన అంశాలనే మీడియా కూడా రాసింది కదా" అని అన్నారు. మంద కృష్ణమాదిగ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి ఎక్స్‌లో పోస్టు పెట్టారని... కూటమిలో చిచ్చు పెట్టాలని శకునిలా తాపత్రయ పడుతున్నారంటూ మండిపడ్డారు. బాలయ్య షో లో కూడా చంద్రబాబు తనకు పవన్‌పై ఉన్న అభిమానం ఎంతో చెప్పారన్నారు. 2027 లో మళ్లీ వైసీపీ ప్రభుత్వం వస్తుందని విజయసాయిరెడ్డి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. జమిలీ ఎన్నికలపై ఇంకా చట్టం చేయలేదని.. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అవ్వాలన్నారు. వైసీపీలో పెరిగిన వలసలు ఆపేందుకే ఈ చిత్తకార్తి కుక్క విజయసాయిరెడ్డి ఇటువంటి ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు. షర్మిల తన కొడుకు పెళ్లికి చంద్రబాబుకు ఆహ్వానపత్రిక ఇవ్వడానికి వెళితే.. పసుపు చీర కట్టుకుని ఆకర్షించిందని ఈ చిత్తకార్తి కుక్క వాగాడు. ఆకర్షించడం అంటే అసలు ఎన్ని అర్థాలు వస్తాయో నీకు తెలుసా? చిత్తకార్తి కుక్కా వైఎస్ దయతో ఎదిగిన నువ్వు.. అదే వైఎస్ బిడ్డపై నీచంగా మాట్లాడతావా. వైసీపీ నేతలు, అభిమానులకు రోషం, పౌరుషం ఉందా.

విజయసాయిరెడ్డి అనే చిత్తకార్తి కుక్కకు బుద్ధి చెప్పే ధైర్యం మీకు లేదా. రెండు చెంపలు పగులకొట్ట కుండా.. ఇంకా పార్టీలో ఉంచుకుని.. పెత్తనం ఇస్తారా. లోకేష్ బాబు జూమ్ మీటింగ్‌లో కొడాలి నాని, వంశీలను నీ ఇంట్లో ఉంచి తీసుకొచ్చావు. ఆనాడు అధికారాన్ని అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా వ్యవహరించడం కాదు. ఇప్పుడు దమ్ముంటే రండి జూమ్ మీటింగ్‌లోకి చూద్దాం. చంద్రబాబుపై ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్న విజయసాయిరెడ్డి.. నీకు సిగ్గు, శరం ఉందా. 16నెలలు జైల్లో ఉన్న విజయసాయిరెడ్డి.. మళ్లీ అవినీతిపై మరోసారి జైలుకు వెళ్లడం ఖాయం. ఇప్పుడు దమ్ముంటే రండి జూమ్ మీటింగ్ లోకి చూద్దాం. ఇక్కడ మాట్లాడితే.. మీడియా వాళ్లే ఈ కుక్కకు బుద్ధి చెబుతారు. అందుకే హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నుంచి మొరుగుతున్నాడు. ఈసారి నేను కూడా హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ కే వచ్చి నీసంగతి చెబుతా. వాస్తవాలు మాట్లాడు.. అంతేకానీ.. ఎక్స్‌లో ఇష్టం వచ్చినట్లు పోస్టు పెడితే.. నీకు దేహశు ద్ధి తప్పదు". అని బుద్దా వెంకన్న హెచ్చరించారు.

# ఇంటి వద్దే ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు

- నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు
- ఆరు నుండి తొమ్మిది నెలల పాటు రాష్ట్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ డ్రైవ్
- సీఎం చేతుల మీదుగా త్వరలోనే ప్రారంభం
- మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



అమరావతి (చైతన్యరథం): క్యాన్సర్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆరు నుండి తొమ్మిది నెలల పాటు రాష్ట్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ డ్రైవ్‌ను నిర్వహించనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖల మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న క్యాన్సర్ రోగులను దృష్టిలో పెట్టుకుని క్యాన్సర్ పై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలనే లక్ష్యంతో 2014 నుండి నవంబరు 7న క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని జరుపుకుంటున్నారన్నారు. ముందస్తు జాగ్రత్తలు, పరీక్షల ద్వారా క్యాన్సర్‌ను నివారించవచ్చన్నారు. 2022లో గ్లోబల్ క్యాన్సర్ అబ్జర్వేటరీ తన నివేదికలో ప్రపంచ వ్యాప్తంగా ఏటా దాదాపు 2 కోట్ల మంది క్యాన్సర్ మహమ్మారి బారిన పడుతున్నట్లు తెలిపిందన్నారు. క్యాన్సర్ క్రమంగా విస్తరించే దేశాల్లో చైనా ప్రథమ స్థానంలో, అమెరికా ద్వితీయ స్థానంలో, భారత్ తృతీయ స్థానంలో ఉన్నట్లు ఆయన తెలిపారు. భారత దేశంలో కూడా ప్రతి ఏటా 14.10 లక్షల మంది కొత్తగా క్యాన్సర్ బారిన పడుతుండగా, వారిలో 9.10 లక్షల మంది మృతి చెందుతున్నారన్నారు. అదే విధంగా మన రాష్ట్రానికి సంబంధించి ఏటా 74 వేల మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని, వారిలో 40 వేల వరకు మృతి చెందుతున్నట్లు ఆ నివేదికలో తెలిపారన్నారు. దేశంలో సంభవించే క్యాన్సర్ వ్యాధుల్లో దాదాపు 70 శాతం వ్యాధులను తగు ముందస్తు పరీక్షలు, జాగ్రత్తలతో నివారించ వచ్చన్నారు. నోటి, రొమ్ము గర్భాశయ ముఖద్వారం ద్వారా సంభవించే ఈ క్యాన్సర్లలో దాదాపు 40 శాతం క్యాన్సర్ కేసులు పొగాకు, ఖైనీలు నమలడం వల్ల, 20 శాతం కేసులు ఇన్ఫెక్షన్ వల్ల, 10 శాతం కేసుల ఇతరత్రా కారణాల వల్ల సంభవిస్తున్నాయన్నారు. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ బారిన 27 శాతం మంది, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారిన 18 శాతం పడుతున్నారని, క్యాన్సర్ పై సరైన అవగాహనతో ముందస్తు పరీక్షలు చేయించుకుని తగు జాగ్రత్తలు తీసుకుంటే నివారించవచ్చన్నారు.

రాష్ట్రం నుండి ఈ మహమ్మారిని తరిమికొట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆరు నుండి తొమ్మిది నెలల పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన 3.94 కోట్ల మందికి నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలను వారి ఇళ్ల వద్దే ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 18 ఏళ్లు పైబడిన దాదాపు 2 కోట్ల మంది మహిళలకు రొమ్ము క్యాన్సర్, 30 ఏళ్లు పైబడిన 1.63 కోట్ల మంది మహిళలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ డ్రైవ్‌లో ఆరోగ్య సిబ్బంది పూర్తి అవగాహనతో పనిచేసేందుకు హోమీ బాబా క్యాన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో వారికి ఇప్పటికే శిక్షణను ఇప్పించామన్నారు. దాదాపు 18 వేల మంది ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది సేవలను వినియోగించుకోనున్నట్లు ఆయన తెలిపారు. వీరిలో 15 వేల మంది ఏఎన్ఎంలు, 3 వేల మంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, 125 మంది అంకాలజీ స్పెషలిస్టులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ డ్రైవ్ లో గుర్తించిన క్యాన్సర్ రోగులను రిఫరల్ ఆసుపత్రులకు పంపించి తగు వైద్య సేవలను అందజేస్తామన్నారు. సమగ్ర ఆరోగ్య సర్వేలో భాగంగా ఈ డ్రైవ్ లో సుగర్, బి.పి., హిమోగ్లోబిన్ వంటి పరీక్షలను కూడా నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో క్యాన్సర్ నివారణకై ఏడాదికి దాదాపు రూ.700 కోట్లను వెచ్చించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రభుత్వం నిర్వహించే ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ డ్రైవ్‌ను రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకుని క్యాన్సర్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దేందుకు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా క్యాన్సర్ స్క్రీనింగ్ డ్రైవ్ కు సంబంధించిన పోస్టర్లను, కరపత్రాలను మంత్రి ఆవిష్కరించారు.

రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సీఎస్ ఎం.టీ.కృష్ణబాబు, కమిషనర్ వాకాటి కరుణ, వైద్య విద్య సంచాలకులు డా.నరసింహం, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**ఎల్లాప్రగడ పేరుపై హర్షం**

ఏలూరు ప్రభుత్వ వైద్యకళాశాల పేరును "డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు ప్రభుత్వ వైద్య కళాశాల, ఏలూరు"గా ప్రకటించటం పట్ల రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త డా. ఎల్లాప్రగడ సుబ్బారావు గౌరవార్థం చేసిన ఈ ప్రతిపాదనను ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకరించటం ఆనందదాయకమన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో మంత్రి సత్యకుమార్ పోస్ట్ చేశారు. 1895లో పశ్చిమగోదావరి జిల్లా భీమునిపట్నంలో జన్మించిన ఎల్లాప్రగడ సుబ్బారావు 1948లో పరమపదించారు. జీవిత పర్యంతం సుబ్బారావు బయో కెమిస్ట్రీ విభాగంలో చేసిన పరిశోధనలు ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది ప్రాణాలు కాపాడేందుకు ఉపకరించాయి. ఆయన పరిశోధనల కారణంగా హెట్రోజెన్, టెట్రాసైక్లిన్ వంటి క్లిష్టమైన యాంటీ బయోటిక్స్ ప్రపంచానికి అందాయి. ఫోలిక్ యాసిడ్ స్వభావం, లక్షణాల గురించి ఆయన ఆవిష్కరణలు ఒక మార్గదర్శక పురోగమనానికి బాటలు వేశాయి. ఏలూరు ప్రభుత్వ కళాశాలకు డా. ఎల్లాప్రగడ సుబ్బారావు పేరు ప్రతిపాదనను తీసుకువచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ ప్రత్యేకంగా అభినందిస్తూ, ధన్యవాదాలు తెలియచేశారు. మానవాళి సంక్షేమం కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహనీయుల స్మృతికి, వారసత్వానికి శాశ్వతత్వం కల్పించే దిశగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇదే స్ఫూర్తితో ఇటీవల మచిలీపట్నం వైద్యకళాశాలకు స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయజెండా రూపశిల్పి పింగళి వెంకయ్య పేరిట నామకరణం చేశాం. మహనీయుల స్ఫూర్తిని ఎన్డీఏ ముందుతరాలకు అందిస్తోందన్నారు.

## ఎంఎస్ఎంఈల ఏర్పాటును ప్రోత్సహించాలి

- సరళతర విధానాలతో పెట్టుబడులకు అనుకూలంగా రాష్ట్రం
- అధికారులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దిశానిర్దేశం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో నూతనంగా ఎంఎస్ఎంఈల ఏర్పాటును ప్రోత్సహించే దిశగా సత్వరం చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయి పర్యవేక్షణ పెంచాలని అధికారులను రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు(ఎంఎస్ఎంఈ), గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. సచివాలయంలో ఎంఎస్ఎంఈ శాఖ పనితీరుపై మంత్రి శ్రీనివాస్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను సరళతరం చేసి మరిన్ని సంస్థల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న ఎంఎస్ఎంఈ పథకాలన్నిటినీ వినియోగించుకునేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. ఔత్సాహికులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించి, పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు తగిన పరిష్కారం చూపాలని సూచించారు. ఇంటికి ఒక పారిశ్రామికవేత్త.. నినాదాన్ని క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి శ్రీనివాస్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ ఎండీ నందిని సలారియా, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌డీబీ రోడ్ల తొలిదశ పనులు సత్వరం పూర్తి చేయాలి

- కాంట్రాక్టర్లతో సమావేశంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి
- కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డీబీ) సహకారంతో జరుగుతున్న రోడ్ల నిర్మాణానికి సంబంధించి తొలి దశ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను రాష్ట్ర రోడ్లు,భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి కోరారు. విజయవాడలోని ఆర్ అండ్ బీ శాఖ ఈఎన్‌సీ కార్యాలయంలో మంత్రి ఆధ్వర్యంలో ఎన్‌డీబీ రోడ్ల కాంట్రాక్టర్లతో గురువారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్‌డీబీ కాంట్రాక్టర్లు వారి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై సానుకూలంగా స్పందించిన మంత్రి.. ప్రభుత్వం అన్ని విధాలా కాంట్రాక్టర్లకు సహకరిస్తుందని, త్వరితగతిన రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, ఈఎన్‌సీ నయిముల్లా, ఎన్‌డీబీ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

**ఇదీ నేపథ్యం..**

మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా గత టీడీపీ ప్రభుత్వం 2019, ఫిబ్రవరి 6వ తేదీన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు ఆర్థిక సహాయంతో రెండు ప్రాజెక్టులకు, ఒక్కొక్క ప్రాజెక్టుకు రూ. 3200 కోట్లు చొప్పున మొత్తం రూ. 6,400 కోట్ల పనులకు పరిపాలనా అనుమతులు ఇచ్చింది. అందులో 70 శాతం ఖర్చు ఎన్‌డీబీది కాగా 30 శాతం రాష్ట్ర ప్రభుత్వం వంతుగా ఒప్పందాలు జరిగాయి.

1. ఆంధ్రప్రదేశ్ మండల కనెక్టివిటీ అండ్ రూరల్ కనెక్టివిటీ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు (**APMCRCIP**).
2. ఆంధ్రప్రదేశ్ రోడ్స్ అండ్ బ్రిడ్జెస్ రీకన్‌స్ట్రక్టింగ్ ప్రాజెక్టు (**APRBRP**).

జిల్లా హెడ్ క్వార్టర్స్ నుంచి మండల హెడ్‌క్వార్టర్స్‌కు, పక్కనున్న మండలాలకు రెండు లైన్ల రహదారులతో అనుసంధానం చేయాలని నిర్ణయించారు. అలాగే బలహీనంగానూ, ఇరుకు గానూ ఉన్న వంతెనలను మళ్లీ పునర్నించేందుకు ప్రతిపాదించారు. ఈ రెండు ప్రాజెక్టుల్లో గుర్తించిన పనులను రెండు దశలుగా చేపట్టారు. మొదటి దశలో 1243.51 కిలోమీటర్ల రోడ్ల అభివృద్ధికి, బ్రిడ్జిల నిర్మాణ పనులకు గాను రూ. 3,013.86 కోట్లకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. మొదటి దశ పనులు 2023 మార్చిలోపు పూర్తి చేయడం లక్ష్యంగా 13 ప్యాకేజీల పనులకు ఒప్పందాలు జరిగాయి. ఎన్‌డీబీ తరఫున రెండు ప్రాజెక్టులకుగాను 30 మిలియన్ అమెరికన్ డాలర్లు అంటే 233 కోట్ల రూపాయలు మొదటి విడతగా విడుదల చేశారు. కరోనా మహమ్మారి (కోవిడ్-19) వ్యాప్తి వల్ల పనుల పురోగతి 9 నెలల పాటు కుంటు పడింది. రాష్ట్రంలోని అప్పటి వైసీపీ ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యతలు మారడం వల్ల బ్యాంకు విడుదల చేసిన నిధులు వేరే పద్దుల కింద వాడుకున్నారు. కనీసం రాష్ట్ర వాటాగా ఇవ్వాల్సిన నిధులు కూడా నాటి ప్రభుత్వం విడుదల చేయలేదు. నాడు కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు జరగకపోవడంతో పనులు ఆపివేశారు. మొదటి దశలో రూ.1855 కోట్ల ఒప్పంద విలువ పనులకు గానూ, కేవలం రూ.530 కోట్ల పనులు, అంటే 23 శాతం మాత్రమే పనులు పూర్తయ్యాయి.

- ఆ తరువాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ ఏడాది అక్టోబర్ 14వ తేదీన ఈ ప్రభుత్వం, మొదటి దశ పనులకు గానూ రూ. 225.46 కోట్లను విడుదల చేసి, కాంట్రాక్టర్లకు చెల్లింపులు జరిపింది. ఒక్కో ప్రాజెక్టుకి రూ. 45 మిలియన్ డాలర్లు అంటే రూ. 385 కోట్ల చొప్పున రెండవ విడతగా నిధులు విడుదల చేయాలని ఎన్‌డీబీని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. అయితే మొదటి దశ పనులు తిరిగి ప్రారంభించడానికి ప్రస్తుత ఎస్ఓఆర్ ప్రకారం ధరలు సవరించాలని, సకాలంలో బిల్లులు చెల్లించాలని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంట్రాక్టర్లు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో మొదటి దశ పనులు తిరిగి ప్రారంభించేందుకు, గుత్తేదారుల సమస్యలు పరిష్కరించడం కోసం గురువారం కాంట్రాక్టర్లతో మంత్రి సమావేశం నిర్వహించారు.

# రాష్ట్రంలో మూడు క్రికెట్ అకాడమీల ఏర్పాటు

◆ఏసీఏ అధ్యక్షుడు ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి

◆మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో ఏసీఏ కౌన్సిల్ సమావేశం



మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో మూడు క్రికెట్ అకాడమీలు పెట్టబోతున్నామని, అనంతపురంలో మహిళా అకాడమీ, విజయనగరంలో మెన్స్ అకాడమీ, విజయవాడ మూలపాడు స్టేడియంలో సీనియర్ మెన్స్ అకాడమీలు త్వరలోనే రాబోతున్నాయని విజయవాడ ఎంపీ, ఏసీఏ అధ్యక్షుడు ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు. బెంగుళూర్‌లో బీసీసీఐ ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్ ఏవిధంగా వుందో అదే విధంగా ఈ మూడు క్రికెట్ అకాడమీ సెంటర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మంగళగిరి ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం కార్యాలయంలో ఏసీఏ అధ్యక్షుడు ఎం.పి కేశినేని శివనాథ్ అధ్యక్షతన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ గురువారం జరిగింది. ఈ సమావేశంలో మంగళగిరి క్రికెట్ స్టేడియం అభివృద్ధి తో పాటు, రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి సంబంధించి దాదాపు 16 అంశాలపై చర్చించారు. అలాగే మంగళగిరి క్రికెట్ స్టేడియం నిర్మాణంలోని లోపాలను సరిచేసేందుకు అహ్మదాబాద్ నరేంద్రమోదీ ఇంటర్నేషనల్ స్టేడియంకు పనిచేసిన పాపుల్యస్ చెన్నైకి చెందిన ఎన్.వి అసోసియేట్స్ ఆర్కిటెక్చర్ కంపెనీలతో మాట్లాడి సలహాలు సూచనలు తీసుకున్నారు. ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ సమావేశం అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ... ఈ సమావేశంలో ఏసీఏను ముందుకు ఏవిధంగా తీసుకువెళ్లాలి? గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రికెట్ అభివృద్ధి చెందే విధంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై చర్చించటం జరిగిందన్నారు. క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు అకాడమీ ఏర్పాటు చేయటం గురించి కూలంకుషంగా చర్చించటం జరిగిందని చెప్పారు. క్రీడాకారులకి మెరుగైన వసతి సౌకర్యాలు వుండే విధంగా ఏర్పాటు చేయటమే కాకుండా క్రీడాకారులు అక్కడే శిక్షణ పొందేందుకు అనుకూలంగా అకాడమీలు ఉంటాయన్నారు. క్రీడా సదుపాయులు లేని గ్రామీణా ప్రాంతాల్లో కూడా గ్రౌండ్స్ ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి త్వరలో ఏర్పాటు చేయబోయే ఈ అకాడమీల్లో శిక్షణ ఇప్పిస్తామన్నారు. ఈ అకాడమీలో శిక్షణ పొందిన క్రికెట్ క్రీడాకారులు ఎక్కువ మంది ఆంధ్రప్రదేశ్ నుంచి ఐపిఎల్‌లో, ఇండియన్ క్రికెట్ టీమ్‌లో సెలెక్ట్ అయ్యే విధంగా శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. రాబోయే ఐపీఎల్ మ్యాచుల్లో ఏపీ నుంచి 20 మంది ఎంపికయ్యేలా ఇంటర్నేషనల్ క్రికెట్ ప్లేయర్స్ తో శిక్షణ ఇప్పించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

### రాబోయే ఐపీఎల్ సీజన్‌లో వైజాగ్ వేదికగా మ్యాచ్‌లు

రాబోయే ఐపీఎల్ సీజన్‌లో రాష్ట్రంలో ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతాయని... అందుకు తగిన విధంగా వైజాగ్ స్టేడియన్ని సిద్ధంగా చేస్తున్నామని కేశినేని శివనాథ్ వెల్లడించారు. మంగళగిరి క్రికెట్ స్టేడియంలో ఇంటర్నేషనల్ మ్యాచ్ లు జరిగేందుకు ఏ విధంగా మెరుగుపర్చాలనే అంశంపై ఆలోచన చేసినట్లు తెలిపారు. ఇందుకోసం అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంని ఎవరైతే ఆర్కిటెక్చర్ వర్క్ చేశారో వారిని సంప్రదించి వారి సూచనలు తీసుకున్నామన్నారు. వైజాగ్, విజయవాడ, మంగళగిరిలో ఉన్న క్రికెట్ స్టేడియాలను సైతం మెరుగుపరిచేందుకు కూడా వారి సూచనలు తీసుకున్నామని తెలిపారు. ఇక రాష్ట్రంలో క్రికెట్ టోర్నమెంట్లు పెంచేందుకు ఆలోచన చేస్తున్నట్లు కేశినేని శివనాథ్ తెలిపారు. అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్లు కూడా తీసుకు రాబోతున్నట్లు చెప్పారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా కృషి చేస్తాం

◆నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు

◆అలంకారప్రాయంగా వ్యవసాయ మార్కెట్లు, రైతుబజార్లు



యర్రగొండపాలెం (చైతన్యరథం): మార్కెట్‌లో కూరగాయల రేట్లు భగ్గుమంటున్నాయి. కానీ నెత్తుటిని చెమటగా మార్చి... రెక్కలు ముక్కలు చేసుకున్న రైతుకి మాత్రం నోట్లో మట్టే... మిగిలుతుందని ఇలాంటి పరిస్థితులు రాకూడదనే నాడు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడ దూరదృష్టితో ఊరూరా రైతు బజార్లు తెరిచి రైతులు తాము పండించిన పంటను తామే స్వయంగా అమ్ముకునే ఏర్పాటు చేశారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు వ్యాఖ్యానించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రైతు బజార్ల నిర్వహణను పూర్తిగా గాలికొదిలేసిందని, వ్యవసాయ మార్కెట్లు సైతం అలంకారప్రాయంగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం యర్రగొండపాలెం పట్టణంలోని పుల్లలచెరువు రోడ్డులో గల వ్యవసాయ మార్కెట్ యార్డ్ భవన సముదాయాన్ని, రైతు బజార్, కమిటీ కార్యాలయాన్ని గూడూరి ఎరిక్షన్‌బాబు పరిశీలించారు. అనంతరం వినుకొండ రోడ్డులో గల మార్కెట్ యార్డ్ ను పరిశీలించారు. రైతులకు ఉపయోగపడేలా సాధ్యమైనంత త్వరలోనే మార్కెట్ యార్డును, రైతు బజార్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని, దీంతో రైతులు నేరుగా తమ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ అభ్యర్థుల కోసం ఎమ్మెల్యే చింతమనేని ఉచిత శిక్షణ

దెందులూరు (చైతన్యరథం): మెగా డీఎస్సీ 2024కు సంబంధించి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏలూరులో నిర్వహిస్తున్నఉచిత శిక్షణ తరగతులకు నిరుద్యోగుల నుంచి పెద్దఎత్తున స్పందన లభిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో విడుదల చేయనున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్లో దెందులూరు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు సాధించేల నిరుద్యోగ అభ్యర్థులకు డీఎస్సీ పై 100 రోజుల ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నమని, శిక్షణ సమయంలో అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ఇవ్వటంతో పాటు ఉచితంగా భోజన సౌకర్యం కూడా కల్పిస్తామని, అభ్యర్థులకు శిక్షణ నిమిత్తం ఒక్క రూపాయి కూడా ఛార్జి లేకుండా శిక్షణ అంతా పూర్తి ఉచితంగా అందిస్తామని ఇప్పటికే చింతమనేని ప్రభాకర్ ప్రకటించి ఆచరణలో చేసి చూపించారు. డీఎస్సీ శిక్షణలో ఎలాంటి రాజీ లేకుండా, ప్రైవేట్ కోచింగ్ సెంటరలకి ధీటుగా విశిష్ట అనుభవం కలిగిన అధ్యాపకులను నియమించి దాదాపు 600మంది అభ్యర్థులకు శిక్షణ ఇస్తున్నారు. దెందులూరు నియోజకవర్గం నుంచి నిరుద్యోగ అభ్యర్థులు శిక్షణ పొంది రాబోయే మెగా డీఎస్సీ 2024 లో అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందేలా అన్ని విధాల వారికి అండగా ఉండి ప్రోత్సహిస్తున్నారు.




## పోటీకి ముందే కాడి కింద పడేసిన వైసీపీ

◆శాంతిభద్రతల పేరుతో ఎమ్మెల్సీ ఎన్నికల నుంచి పలాయనం

◆అసెంబ్లీకి వెళ్లనప్పుడు పదవులు ఎందుకోసం? రాజకీనామాలు చేయండి

◆ఎక్స్ వేదికగా వైసీపీ నాయకుల తీరును ఎండగట్టిన టీడీపీ నేత సయ్యద్ రఫీ



అమరావతి (చైతన్యరథం): గెలుపుపై నమ్మకం లేక... ఓటమి భయంతోనే కృష్ణా - గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నుంచి వైసీపీ తప్పుకుందని, రాష్ట్రంలో శాంతిభద్రతలకు పూర్తిగా అదుపులోనే ఉన్నాయని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతనిధి సయ్యద్ రఫీ వ్యాఖ్యానించారు. వైసీపీ నాయకులు మాత్రం రాష్ట్రంలో శాంతిభద్రతలు సాకుగా చూపించి ఎన్నికల నుంచి పలాయనం చిత్తగించిందన్నారు. ఆడలేక మద్దెల ఓడు అనే విధంగా వైసీపీ తీరు ఉందని మండిపడ్డారు. ఈ మేరకు గురువారం ఎక్స్ వేదికగా సయ్యద్ రఫీ స్పందిస్తూ తన ట్వీట్‌ను వైసీపీ నాయకుడు జగన్‌కు ట్యాగ్ చేశారు. నాలుగు నెలల కూటమి పాలన పట్ల ప్రజలు పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని, ఎన్ని అబద్దాలు చెప్పినా ప్రజలు వినే పరిస్థితుల్లో లేరన్న విషయాన్ని ముందే గ్రహించిన వైసీపీ నేతలు ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నారని తెలిపారు. పోటీకి ముందే కాడి కింద పడేసిన వైసీపీ నేతలు, కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, రాష్ట్రంలో శాంతిభద్రతలను సాకుగా చూపిస్తున్న వైసీపీ నాయకులకు ఎన్నికలు నిర్వహించేది రాష్ట్ర ప్రభుత్వం కాదని, కేంద్ర ఎన్నికల సంఘమనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ట్వీట్ చేశారు.

### అసెంబ్లీకి వెళ్లనప్పుడు పదవులు ఎందుకోసం? రాజీనామాలు చేయండి

తమ సమస్యలపై సమగ్రంగా చర్చించి న్యాయం చేయాలని ప్రజలు నమ్మి ఓటేసి గెలిపిస్తే... తాము మాత్రం అసెంబ్లీకి వెళ్లేది లేదని జగన్ ప్రకటించడం వింతగా ఉందని, అసెంబ్లీకి రాలేని వ్యక్తులకు ఎమ్మెల్యే పదవులు ఎందుకు? వాటికి రాజీనామా చేయాలని సయ్యద్ రఫీ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. " వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తాను... తన పార్టీ ఎమ్మెల్యే లు అసెంబ్లీ సమావేశాలకు వెళ్ళబోమని తేల్చి చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు జరిగే సమయంలో ప్రెస్‌మీట్ పెట్టి ప్రజా సమస్యలు చెపుతామని చెప్పారు. అర్హత లేకపోయినా ప్రతిపక్షనాయకుడి హోదా ఇస్తేనే వెళతానంటున్నారు. అసలు ప్రజల ఎన్నుకుంది అసెంబ్లీకి వెళ్లి తమ సమస్యలు ప్రస్తావించమని, అసెంబ్లీకి వెళ్ళనపుడు రాజీనామాలు చేయాలి. అప్పుడు అసెంబ్లీకి వెళ్లేవాళ్లనే ఎన్నుకుంటారు" అని సయ్యద్ రఫీ ట్వీట్ చేశారు.

## విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యకు గొట్టిపాటి లక్ష్మి శాశ్వత పరిష్కారం

దర్శి (చైతన్యరథం) : విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ శాశ్వత పరిష్కారాన్ని చూపించారు. దర్శి మండలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు ఆమె శాశ్వతంగా పరిష్కరించారు. విద్యార్థులకు సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో నిత్యం రెండు కిలోమీటర్ల మేర నడుచుకుంటూ స్కూల్‌కు వెళ్లాల్సి వస్తుందని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను పలువురు గ్రామస్థులు ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే శాశ్వత పరిష్కారం చూపేందుకు ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయించారు. దర్శి మండలంలోని దేవవరం, కట్టుబడి వారిపాలెం, పోతవరం గ్రామల నుండి హై స్కూల్, మోడల్ స్కూల్ లకు వెళ్లే విద్యార్థినీ విద్యార్థులకు శాశ్వత పరిష్కారం లభించింది. దీంతో ఓవైపు గ్రామస్తులు, మరోవైపు విద్యార్థిని విద్యార్థులు థాంక్యూ గొట్టిపాటి లక్ష్మీ అంటూ ధన్యవాదాలు తెలిపారు.





# విద్యుత్ ఛార్జీల విషయంలో వైసీపీ విష ప్రచారం

◆మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు (చైతన్యరథం) : వైసీపీ ఐదేళ్ల పాలనలో "2019 - 2024" విద్యుత్ రంగంపై రూ.1 లక్షా 29 వేల కోట్ల మేర జగన్‌రెడ్డి అప్పులు చేశాడని, ఆ పాపమే ఇప్పుడు ప్రజల పాలిట గుదిబండగా మారిందని ఎమ్మెల్యే గళ్లా మాధవి విమర్శించారు. గురువారం తాళ్లాయపాలెంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా జరిగిన విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గళ్లా మాధవి పాల్గొన్నారు. అనంతరం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ... జగన్‌రెడ్డి తన పాలనలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన విషయం వైసీపీ నేతలు మరిచి ఇప్పుడు నంగనాచి మాటలు మాట్లాడుతున్నారని, విద్యుత్ ఛార్జీలు చంద్రబాబునాయుడు పెంచారని విష ప్రచారం చేయటం వైసీపీ నేతలకు తగదన్నారు. విద్యుత్ రంగంలో జగన్‌రెడ్డి తన అసమర్థ విధానాలతో ప్రజల నడ్డి విరిచారని, ట్రూఅప్ ఛార్జీల పేరుతో అదనపు భారం మోపారన్నారు. వైసీపీ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచడం వల్ల 1.53 కోట్ల మంది ప్రజలు ఇబ్బందిపడ్డారన్నారు. రాష్ట్ర విద్యుత్ రంగంలో ఎవరైనా పెట్టుబడులు పెట్టాలంటే వెనుకంజ వేసే పరిస్థితి నెలకుందన్న విషయం వైసీపీ నేతలు గుర్తు పెట్టుకోవాలన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఉన్నప్పుడు 1994 - 95లో దేశమంతా విద్యుత్ రంగం సంక్షోభంలో ఉందని, దీని నుండి ఆంధ్రప్రదేశ్‌ను బయటపడేసేందుకు చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి, 2004 నాటికి మిగులు విద్యుత్ సాధించారాని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. తాము అధికారంలో ఉన్నప్పుడు 2014 - 2019 మధ్య నిరంతర విద్యుత్ 24 గంటలు అందించామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. నేడు ఆ దిశగా నవ్యాంధ్ర ప్రదేశ్ అమరావతికి భవిష్యత్తులో నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా తాళ్లాయపాలెంలో రాష్ట్రంలోనే మొదటి జీఐఎస్ విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించరన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 5 విద్యుత్ సబ్ స్టేషన్లు ప్రారంభోత్సవాలు,14 సబ్ స్టేషన్లకు సీఎం చంద్రబాబు శంకుస్థాపనలు చేసారని, రాష్ట్ర అభివృధికి, ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు.





# ప్రాణం నిలిపిన ఎమ్మెల్యే జీవీ మానవత్వం

◆కాన్వాయ్ వాహనంలో క్షతగాత్రుడిని వైద్యశాలకు తరలింపు

వినుకొండ (చైతన్యరథం): ఆపద సమయంలో వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చూపించిన మానవత్వం, సత్వర స్పందన ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడింది. రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ప్రాణాలు నిలిపారు. వివరాల్లోకి వెళితే వినుకొండ మండలం విఠంరాజుపల్లి వద్ద రహదారి దాటుతుండగా బాధితుడు గాదె మహానందరెడ్డిని లారీ బలంగా ఢీకొట్టింది. సరిగ్గా అదే సమయానికి అటుగా వినుకొండ వెళ్తున్న ఎమ్మెల్యే జీవీ ప్రమాదాన్ని గమనించి వెంటనే తన వాహనం ఆపారు. రహదారిపై గాయాలతో రక్తమోడుతూ పడిఉన్న క్షతగాత్రుడిని చూసి చలించారు. ప్రమాదం విషయం తెలుసుకుని తన కాన్వాయ్ వాహనంలో బాధితుడిని వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి దగ్గరుండి పంపించారు. అంతేకాక ఎమ్మెల్యే జీవీ తానే స్వయంగా ప్రమాద బాధితుడిని వాహనంలో ఎక్కించారు. ఆ వెంటనే ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుడికి ఫోన్ ద్వారా సమాచారం అందించి క్షతగాత్రుడికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధితుడి తలకు గాయమైందని, సీటీ స్కాన్ తీయించి ప్రత్యేక చికిత్స అందించాలని కూడా సూచించారు. అతడి ఆరోగ్య పరిస్థితిపై తనకు తర్వాత కూడా వివరాలు తెలియజేయాలని ఆదేశించారు.



# తెలుగుదేశం సభ్యత్వానికి ప్రజాదరణ వెల్లువ

◆విజయవాడలో సభ్యత్వ నమోదు కేంద్రాన్ని పరిశీలించిన బుద్దా వెంకన్న

విజయవాడ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి పెద్దఎత్తున స్పందన లభిస్తుందని, రోజు రోజుకు ప్రజాదరణ పెరుగుతోందని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న వ్యాఖ్యానించారు. గురువారం విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు 44వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బుద్దా వెంకన్న పాల్గొన్నారు. సభ్యత నమోదు కార్యక్రమం చెరువు సెంటర్ 44వ డివిజన్ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించగా... తెలుగుదేశం పార్టీ స్థానిక 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి తన సభ్యత్వాన్ని పునరుద్దరణ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మైలవరపు దుర్గారావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ బదుగు గణేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ సింగ్, వెణతురుమిల్లి శ్రీనివాస్, చౌద శ్రీనివాస్, శంకర్ శాస్త్రి, గుంజ ఏడుకొండలు, అడపాక రామారావు, వివిధ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, 40 డివిజన్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య, 52వ డివిజన్ అధ్యక్షులు ఈగల సాంబశివరావు, 50వ డివిజన్ అధ్యక్షులు కొప్పుల గంగాధర్ రెడ్డి, 39వ డివిజన్ అధ్యక్షులు రేగళ్ల లక్ష్మణరావు, సురభి బాలు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి తిమింగలాలను బయటకు లాగుతాం

◆ ఎమ్మెల్యే మాధవిరెడ్డి హెచ్చరిక

కడప (చైతన్యరథం): కడప నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో రసాభాస జరిగింది. మేయర్ ఛాంబర్‌లో ఇద్దరు టీడీపీ ఎమ్మెల్యేలకు కుర్చీలు తీసేశారు. దీంతో టీడీపీ ఎమ్మెల్యే మాధవిరెడ్డి నిల్చొని నిరసన తెలిపారు. మరోవైపు ఆమె మాట్లాడుతుండగా మేయర్ సురేశ్, కార్పొరేటర్లు అడ్డుకున్నారు. ఎక్స్ అఫీషియో మెంబర్‌గా మాట్లాడే అవకాశం ఉందని మాధవి పట్టుబట్టారు. ఆమె మాట్లాడుతూ పాలకవర్గం తీరుపై మండిపడ్డారు."మహిళను అవమానిస్తారా? మీరు లాగేసినా ప్రజలు నాకు కుర్చీ ఇచ్చారు. కుర్చీల కోసం పోరాడాల్సిన అవసరం నాకు లేదు. సమావేశమంతా నిల్చొని మాట్లాడే శక్తి నాకుంది. అహంకారం, అధికారం ఎక్కువైతే ఎలా ప్రవర్తిస్తారో చూస్తున్నాం. అవినీతి తిమింగలాలను బయటకు లాగుతాం" అని మాధవిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.




# అర్చక బంధువు చంద్రబాబు నాయుడు

◆హర్షం వ్యక్తం చేసిన అర్చక, బ్రాహ్మణ సంఘాలు

◆నాలుగు నెలల్లో నాలుగు జీవోలు ఇచ్చి "ఇది మంచి ప్రభుత్వం" అనిపించుకున్న ఎన్డీఏ కూటమి

అమరావతి : (చైతన్యరథం): దేవాదాయ శాఖలో పనిచేసే అర్చకులకు రూ.15,000ల జీతం పెంచుతూ ఇచ్చిన జీవోపై బ్రాహ్మణ చైతన్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర అర్చక సంఘాలు గుంటూరులో హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా గుంటూరు బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ, అర్చక జేఏసీ నాయకులు జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో చాలామంది అర్చక కుటుంబాలు కేవలం రూ.5,000ల జీతానికి పనిచేస్తున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాలుగు నెలల్లోనే అర్చకులకు రూ.15,000లకు పెంచుతూ ప్రత్యేక జీవో ఇవ్వడం చాలామంది అర్చక కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపిందన్నారు. గత జగన్ ప్రభుత్వం మాత్రం అర్చకుల సమస్యలపై ఎక్కడా స్పందించిన దాఖలాలు లేవని, కేవలం రూ.5 వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుదన్నారు. గత ప్రభుత్వంలో దేవాలయాల్లో దేవుని ముందే అర్చకులపైన దాడులు జరుగుతున్నా, రథాలు తగలబెట్టినా, దేవతా విగ్రహాలు ఛిన్నం చేసినా సరే కనీసం జగన్ ప్రభుత్వం స్పందించిన దాఖలాలు కూడా లేవన్నారు. జగన్ ప్రభుత్వం బ్రాహ్మణ వ్యతిరేక కార్యకలపాలకు పెద్దఎత్తున పాల్పడిందని బ్రాహ్మణ సంఘం నేతలు మండిపడ్డారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కలసి అర్చకుల సమస్యలపై, బ్రాహ్మణుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, మేనిఫెస్టోలో పెట్టిన వివిధ అంశాల్లో ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలల్లో 4అంశాలకు గాను నాలుగో జీవోలు ఇస్తూ వాటిని అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టటం హర్షణీయమన్నారు. ప్రైవేట్ దేవాలయాల్లో కూడా కనీస జీతాలు లేకుండా, కుటుంబం గడవని స్థితిలో చాలామంది అర్చకులు ఉన్నారని, వారికి కూడా దేవాదాయ శాఖ లేదా ప్రభుత్వం ద్వారా మేలు చేసే ప్రక్రియలు ఈ ప్రభుత్వం త్వరితగతిన చేపట్టాలని కోరారు.



**నాలుగు నెలల్లో నాలుగు జీవోలు**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి నాలుగు నెల్లలోనే నాలుగు కొత్త జీవోలు విడుదల చేయడం సంతోషంగా ఉందని, మొదటి జీవో ప్రైవేటు దేవదాయ శాఖ ఖర్చులకు రూ.15,000, రెండో జీవో దేవాలయాల్లో జరిగే ఆగమ విధానాలు, కైంకర్యాలు, సాంప్రదాయాలు తదితర అంశాల్లో ఎండోమెంట్ అధికారులు, పాలక మండళ్ళ పెత్తనం లేకుండా జీవో ఇవ్వడం, మూడో జీవోగా ధూప దీప నైవేద్య పథకం కింద ఇబ్బందులు ఎదుర్కొనే దేవాలయాల్లో పదివేల రూపాయలు, రిటైర్ అయిన వేద పండితులకు 3000 రూపాయలు జీవనభృతుని అందజేస్తూ జీవో ఇవ్వటం జరిగిందన్నారు. నాలుగో జీవో 50 వేల రూపాయల పైబడిన ఆదాయం ఉన్న దేవాలయాల అర్చకులకు రూ.15,000లు ప్రకటిస్తూ జీవో ఇవ్వటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడిచిన సందర్భంలో అర్చకులకు అండదండగా కూటమి ప్రభుత్వం నిలిచిందని చంద్రబాబునాయుడు అర్చక బంధువుగా మారారని, ఇలానే గత చంద్రబాబు ప్రభుత్వంలో వంశపారంపర్య అర్చకులకు విధివిధానాలను రూపొందించే జీవో 76ను పునరుద్ధరించి రూల్స్ అమలయ్యేలాగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవాదాయశాఖ మంత్రి కృషి చేయాలని కోరారు. దేవాలయాల్లో పనిచేసే అర్చకులు కూటమి ప్రభుత్వం పేరు మీద, చంద్రబాబు నాయుడు, కొణిదల పవన్ కళ్యాణ్, నారా లోకేష్, ఆనం రామనారాయణరెడ్డి పేర్లతో వారి కుటుంబ సభ్యుల పేర్లతో నిత్య పూజలు చేయవలసిందిగా శ్రీధర్ శర్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బృందావనం గోపీచంద్, యనమదల ఆంజనేయులు, ఐలూరి శ్రీనివాస్, వినోద్ శర్మ,చిలుమూరి గిరి వేదాంతం లక్ష్మణ్, ఎండపల్లి శబరి, చిలుమూరు ఫణి, వంగవీటి చైతన్య వర్ధమాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్య కుమార్‌యాదవ్ గురునానక్ కాలనీలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్‌ను మర్యాదపూర్వకంగా గురువారం ఆయన నివాసంలో బేటీ అయ్యారు. మంత్రి వై.సత్య కుమార్ యాదవ్‌కు ఎంపి కేశినేని శివనాథ్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌తో కలిసి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మంత్రి వై.సత్య కుమార్‌యాదవ్‌ను శాలువా సత్కరించారు. ఎన్టీఆర్ జిల్లా, రాష్ట్ర రాజకీయ పరిస్థితులతో పాటు పలు అంశాలపై చర్చించారు.

## పరుగుల వీరుడు హిమతేజను అభినందించిన మంత్రి మండిపల్లి



విజయవాడ (చైతన్యరథం): తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన వి.హిమాతేజ దుబాయిలో జరిగిన అండర్-20 జూనియర్ ఏసియన్ గేమ్స్‌లో 4%ఇ%100 మీటర్ల రీలే పోటీలలో కాంస్య పతకం సాధించాడు. గురువారం విజయవాడ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కాంస్య పతాకాన్ని మంత్రి చేతుల మీదుగా అందుకున్నారు. కాగా హిమతేజ 100 మీటర్ల పరుగుపందెంలోను 4%ఇ%100 మీటర్ల రిలే పోటీలలో అంతర్జాతీయంగా రెండు పతాకాలు, జాతీయంగా 5 పతాకాలు, రాష్ట్ర స్థాయిలో 9 పతకాలు సాధించారని తెలిపారు. దేశం తరఫున పోటీల్లో పాల్గొంటున్న ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి తనకు అన్ని విధాల సహకారం అందించి క్రీడలలో రాణించేందుకు ప్రోత్సాహం కల్పించాలని మంత్రికి విన్నవించారు. మంత్రి మాట్లాడుతూ నూతన క్రీడ పాలసీ ద్వారా క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఏర్పడుతుందని వారికి భరోసా ఇచ్చారు.

# శాంతి భద్రతలపై జగన్ మాట్లాడటం విడ్డూరం

◆ మహిళలపై కించపరిచే పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు

◆ కూటమి ప్రభుత్వంపై జగన్ విషప్రచారం

◆ 11 సీట్లకు పరిమితం చేసినా జగన్‌కు సిగ్గు రాలేదు

◆ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో శాంతి భద్రతల గురించి జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఐదేళ్లు వ్యవస్థలన్నీ తన చేతిలో పెట్టుకుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ సోషల్ మీడియా గురించి మాట్లాడటం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా విమర్శించారు. అమరావతిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టిన వారిని వదిలేది లేదన్నారు. సోషల్ మీడియాలో మహిళలను కించపరిచే విధంగా సైకో పార్టీలు, సైకో నేతలు కొందరు పోస్టులు పెట్టి ఇబ్బందులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆంధ్రప్రదేశ్ పరువును జగన్ ఎప్పుడో నాశనం చేశారని, జగన్ చెప్పే అబద్దాలు రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. ఆడబిడ్డల జోలికి వస్తే ఎంతటి వారైనా జైలుకు వెళ్లక తప్పదని ఆయన హెచ్చరించారు. చేయని తప్పునకు చంద్రబాబుపై అన్యాయంగా జగన్ తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపడంతోనే జగన్ పని అయిపోయిందని అన్నారు. చంద్రబాబును అన్యాయంగా జైలుకు పంపారని కసితో రాష్ట్ర ప్రజలంతా జగన్‌కు బుద్ధి చెప్పారని అన్నారు. జగన్ చెప్పేవన్నీ అబద్ధాలేనని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. చంద్రబాబు సంపదను సృష్టించే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలరని ఆయన కొనియాడారు. అనవసరంగా చంద్రబాబును విమర్శిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. మహిళలపై ఎక్కువగా లైంగిక దాడులు జరిగాయని అసభ్య పోస్టులు పెట్టిన వారిని అరెస్టు చేస్తే తప్పేంటి అని ఆయన అన్నారు. జగన్ హయాంలో గుంటూరుకు చెందిన వృద్ధ మహిళ రంగనాయకమ్మ పోస్టు పెట్టిందని జగన్ రంగనాయకమ్మను అరెస్ట్ చేయించలేదా? అని ఆయన ప్రశ్నించారు. హోం మంత్రి అనితను వైసీపీ సైకోలు విమర్శించడం దుర్మార్గమన్నారు.

## విజ్ఞత కలిగిన ఏ పట్టభద్రుడు వైసీపీకి ఓటేయడు

◆ ఓటమి భయంతోనే గ్రాడ్యుయేట్ ఎన్నికలకు వైసీపీ దూరం

◆ టీడీపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర



విజ్ఞత కలిగిన ఏ పట్టభద్రుడు కూడా వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీకి ఓటేసేందుకు సిద్ధంగా లేదని, ఇది గ్రహించిన వైసీపీ నాయకులు ఎన్నికలకు ముందే కాడిని కింద పడేసి పోటీ నుంచి పలాయానం చిత్తగించారని టీడీపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ దారపనినేని నరేంద్ర వ్యాఖ్యానించారు. ఈ మేరకు గురువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఓటమి భయంతోనే గ్రాడ్యుయేట్ ఎన్నికలకు వైసీపీ దూరంగా ఉందని, ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల ఎన్నికలకు దూరంగా ఉంటామని ప్రకటించడం చూస్తుంటే ఓటమి భయం ఏవిధంగా వైసీపీని వెంటాడుతుందో అర్ధం చేసుకోవచ్చునన్నారు. నాడు సార్వత్రిక ఎన్నికల ముందు జరిగిన పట్టభద్రుల ఎన్నిక మూడు స్థానాల్లో వైసీపీ ఘోరంగా ఓటమిపాలైందని, ఇప్పుడు పోటీ చేస్తే కనీసం డిపాజిట్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికే జగన్ కు కోలుకోలేని షాక్ లు తగులుతున్నాయని దీంతో అసెంబ్లీ సమావేశాలకు సైతం వైసీపీ దూరంగా ఉండాలని నిర్ణయించిందని, ప్రజా తీర్పును గౌరవించి అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ నాయకులు హాజరుకావాలని దారపనేని నరేంద్ర సూచించారు.

# నరసరావుపేటలో ప్రజావేదిక

◆ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు



నరసరావుపేట (చైతన్యరథం): నరసరావుపేట మండలం ములకలూరు గ్రామంలో ప్రజా సమస్యలపై ప్రజా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమనికి నరసరావుపేట శ్యాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల వద్ద నుండి వినతి పత్రాలను తీసుకున్నారు. గ్రామంలో చేపట్టవలసిన అభివృద్ది కార్యక్రమల గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలో చేపట్టిన నుండి సంక్షేమం, అభివృద్ది కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. పెన్షన్ పెంపు, వికలాంగులకు 3వేల నుండి 6వేలకు పెంపు ట్రై సైకిల్స్ అందించడం, పేదలకు 5రూపాయలకే భోజనం అందిస్తున్న అన్న క్యాంటిన్లను ప్రారంభించటం, సకాలంలో ఉద్యోగులకు జీతాలు అందించడం, గ్రామాలలో ఎన్నడూ లేని విధంగా గ్రామ సభలు నిర్వహించి గ్రామాలలో రోడ్డులు, సైడ్ కాలువల నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా గ్రామాలలో ప్రతి ఇంటికి మంచినీరు అందించే కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే విజయవాడకు వరదలు వచ్చాయని, ప్రజలను కాపాడుకోవడం కోసం రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లను తీర్చిదిద్దే రోడ్ల మరమ్మతుల కార్యక్రమం, దీపావళి కానుకగా అక్క చెల్లెళ్లకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామని అన్నారు. రాజధాని లేని రాష్టానికి అమరావతిని పునః ప్రారంభించడం గత ప్రభుత్వంలో రాష్ట్రం నుండి పారిపోయిన పరిశ్రమలను తీసుకువరడమే కాకుండా కొత్త పరిశ్రమలను తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం వంటి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన దుర్మార్గుడు జగన్

◆ రాజ్యాంగం, విలువలు ఆయనకు ఇప్పుడు గుర్తుకు వచ్చాయా?

◆ చట్టం, రాజ్యాంగం గురించే మాట్లాడే అర్హత జగన్ కు లేదు

◆ మండిపడ్డ టీడీపీ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



అమరావతి (చైతన్యరథం): ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన దుర్మార్గుడు జగన్ అని... ఐదేళ్ల తన పాలనలో ఏనాడు చట్టాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించని వ్యక్తి ఈ రోజు నీతులు చెబుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. కూటమి పాలనపై బురదచల్లడమే లక్ష్యంగా వారానికోకసారి బెంగళూరు నుంచి తాడేపల్లి వచ్చి పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏనాడు చట్టం,41ఏ, సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ గుర్తుకు రాలేదా? డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం గురించి ఏరోజైనా మాట్లాడారా? పోలీస్ యంత్రాంగాన్ని ఉపయోగించి ఏ విధంగా ప్రతిపక్షాల మీద ప్రజల పైన దాష్టీకాలు చేసావో మర్చిపోయావా? అంటూ దేవినేని ఉమా ధ్వజమెత్తారు. నాడు చంద్రబాబునాయుడి పర్యటనను అడ్డుకుని దాడి చేస్తే డీజీపీతో భావ ప్రకటన స్వేచ్ఛ అంటూ నీతి వ్యాఖ్యాలు మాట్లాడించిన జగన్... నేడు న్యాయం, ధర్మం, ట్రూత్, పోస్టులు అంటూ మాట్లాడటం వింతగా ఉందన్నారు. వైసీపీ పేటీఎం బ్యాచ్ ఇప్పటికి చంద్రబాబు, పవన్, లోకేష్ లపై సోషల్ మీడియా ద్వారా అసభ్యకరమైన పదజాలంతో అల్లరి చేయిస్తూ మరోవైపు నీతి వ్యాఖ్యాలు చేపట్టం దారుణమన్నారు. నాడు ఇలాంటి అరాచకాలకుపాల్పడినందుకే మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి కేవలం 11 సీట్లు మాత్రమే ఇచ్చి బుద్ది చెప్పారని అన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా వైసీపీ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకుంటుంటే జగన్... చట్టాల గురించి మాట్లాడుతున్నారని, అసెంబ్లీకి వెళ్లకుండా మీడియాలో ప్రశ్నిస్తా అంటూ మాట్లాడటం చూస్తుంటే అంటున్నావ్ మరి నీవు మీడియా మీద దాష్టికాలు చేసినప్పుడు మీడియా గుర్తుకు రాలేదా? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రఘురామిరెడ్డితో ఎంతటి దాష్టికాలకు పాల్పడ్డావో మర్చిపోయావా? 53 రోజులపాటు చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టి నీవు నీతులు న్యాయాలు చట్టాల గురించి మాట్లాడుతున్నావా? అసెంబ్లీలోకి వెళ్లి కూటమి ప్రభుత్వం అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చొని రోత, అవినీతి పత్రికలో అబద్దాలు అసత్యాలు వండి వారుస్తూ ప్రజల్ని తప్పుదారి పట్టించేందుకు జగన్ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తండ్రి అధికారం అడ్డుపెట్టుకొని క్విడ్ ప్రోకో తో అడ్డగోలుగా వేలకోట్లు సంపాదించడమే కాకుండా అధికారాన్ని అడ్డుపెట్టుకుని వేల కోట్లు దోచుకున్న జగన్... ఈనాడు న్యాయం, చట్టం గురించి చెప్పడం దుర్మార్గమన్నారు. జగన్ దోచుకున్న వేలకోట్ల ప్రజల సంపద మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు రప్పిస్తామని దేవినేని ఉమామహేశ్వరరావు వెల్లడించారు.



## ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడిన మోదీ

న్యూఢిల్లీ: అమెరికా 47వ దేశాధ్యక్షుడిగా ఎన్నికైన రిపబ్లికన్ నేత డోనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్‌లో సంభాషించారు. భారత్, అమెరికా మధ్య ఉన్న వాణిజ్య బంధాన్ని గుర్తు చేశారు. ట్రంప్ తొలి దశ పాలన సమయంలో.. ఆయనకు మోదీ మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. ఆ జ్ఞాపకాలను మోదీ నెమరేసుకున్నారు. 2019 సెప్టెంబర్‌లో హూస్టన్‌లో జరిగిన హౌడీ మోదీ ఈవెంట్‌ను కూడా ప్రధాని మోదీ గుర్తు చేశారు. 2020 ఫిబ్రవరిలో నమస్తే ట్రంప్ పేరుతో అహ్మదాబాద్‌లో కార్యక్రమాన్ని నిర్వహించిన విషయం తెలిసిందే. అమెరికా, భారత్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం గురించి మాట్లాడారు. టెక్నాలజీ, రక్షణ, ఎనర్జీ, అంతరిక్ష రంగాలతో పాటు ఇతర రంగాల్లోనూ సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు ఇద్దరూ పేర్కొన్నారు.



## భారత్‌లో మరణశిక్ష రాజ్యాంగబద్ధమేనా?

◆ఏఐ లాయర్‌కు ప్రశ్న వేసిన సీజేఐ చంద్రచూడ్

న్యూఢిల్లీ: భారతదేశంలో మరణశిక్ష రాజ్యాంబద్ధమేనా? అంటూ చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు చెందిన లాయర్‌కు ఓ ప్రశ్న వేశారు. ఢిల్లీలో గురువారం నేషనల్ జుడిషియల్ మ్యూజియంను చీఫ్ జస్టిస్ ప్రారంభించారు. ఆ సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు చెందిన లాయర్‌కు ఓ ప్రశ్న వేశారు. ఏఐ లాయర్‌ను ఆయన తన ప్రశ్నతో పరీక్షించారు. భారత్‌లో మరణశిక్ష రాజ్యాంబద్ధమేనా అని ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు కృత్రిమ మేధకు చెందిన లాయర్ సమాధానం ఇచ్చారు. అడ్వకేట్ టై కట్టుకుని, కంటి అద్దాలు ధరించిన ఆ ఏఐ లాయర్ మాట్లాడుతూ.. అవును, భారత్‌లో మరణశిక్ష రాజ్యాంగబద్ధమే అని పేర్కొన్నారు. చాలా అరుదైన కేసుల్లో మాత్రమే ఆ శిక్షను ఖరారు చేస్తారని, చాలా హేయమైన నేరాలకు సుప్రీంకోర్టు ఆ శిక్ష వేస్తుందన్నారు. ఏఐ లాయర్ ఇచ్చిన సమాధానంతో సీజే చంద్రచూడ్ ఆశ్చర్యపోయారు. నవ్వుతూ ఆయన అక్కడ నుంచి కదిలారు. సోమవారం నుంచి కొత్త సీజేగా బాధ్యతలు స్వీకరించనున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నటి కస్తూరి అరెస్ట్‌కు రంగం సిద్ధం!



చెన్నై: తెలుగువారిని కించపరిచేలా వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నటి కస్తూరిని అరెస్టు చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. అదే సమయంలో తనకు బెదిరింపులు వస్తున్నాయని, ఎవరి బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని ఆమె తాజాగా తన ఎక్స్ పేజీలో ప్రకటించారు. ఇటీవల ఎగ్మూరులో జరిగిన ఓ పార్టీ మహానాడులో నటి కస్తూరి తెలుగువారిని కించపరిచేలా వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. కస్తూరిపై రెండు తెలుగు రాష్ట్రాల తెలుగు సంఘాలు, నగరంలోని తెలుగు సంఘాల నేతల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చివరకు ఆమె తెలుగువారి గురించి చేసిన విమర్శలకు బేషరతుగా క్షమాపణ చెప్పింది. అదే సమయంలో తెలుగువారిని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన కస్తూరిపై రాష్ట్రంలోని పలు స్టేషన్లలో కేసులు నమోదవుతున్నాయి. ఆ మేరకు ఎగ్మూరు పోలీసుస్టేషన్‌లో దాఖలైన ఫిర్యాదు పరిశీలించిన పోలీసులు నటి కస్తూరిపై నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. త్వరలో ఆమెను విచారించడానికి సమన్లు పంపించాలని ఎగ్మూరు పోలీసులు నిర్ణయించారు.

## ఉగ్రవాద నిర్మూలనకు పటిష్ఠ చర్యలు

◆కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టీకరణ



న్యూఢిల్లీ: ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి మోదీ సర్కార్ ఎంతో కృషి చేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. అందుకు గొప్ప వ్యూహంతో ముందుకెళ్తున్నామన్నారు. ఢిల్లీలో గురువారం జరిగిన 'యాంటీ టెర్రర్ కాన్ఫరెన్స్ -2024' ప్రారంభోత్సవంలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. "దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తోంది. అంతర్గత భద్రత కోసం సరిహద్దుల వద్ద ఇప్పటివరకు 36 వేల మందికి పైగా పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వారందరికీ నివాళులర్పిస్తున్నా. దేశం తరపున వారి కుటుంబాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఉగ్రవాద కార్యకలాపాల కట్టడి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 'జీరో టాలరెన్స్' నినాదంతో ముందుకెళ్తోంది. ప్రస్తుతం ప్రపంచం అంతా ఈ విధానాన్నే అనుసరిస్తోంది" అని అమిత్ షా పేర్కొన్నారు.

"ఉగ్రవాదంపై పోరాడేందుకు బలమైన వ్యవస్థను ఏర్పాటుచేశాం. అయితే.. ఉగ్రవాదులు ఎలా దాడి చేసినా దానిని మనం ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకు యువ అధికారులకు అత్యున్నత సాంకేతిక నైపుణ్యం అవసరం. భవిష్యత్తులో వారి శిక్షణలోను దీనిని భాగం చేస్తాం. ఉగ్రవాదంపై పోరాడేందుకు కేంద్ర మంత్రిత్వశాఖ మరో అడుగు ముందుకు వేస్తోంది. జాతీయ ఉగ్రవాద నిరోధక విధానాన్ని, మరింత బలమైన వ్యూహాన్ని తీసుకువస్తాం" అని తెలిపారు.

## చెన్నైలో మార్చిలోగా డ్రైవర్ రహిత మెట్రో రైళ్లు

◆ఏపీలోని శ్రీసిటీలో సిద్ధమవుతున్న రైళ్లు



చెన్నై: చెన్నై నగరంలో రెండో దశ మెట్రో రైలు మార్గాల్లో డ్రైవర్ రహిత మెట్రోరైళ్లు పరుగులు తీయనున్నాయి. రూ.63,246 కోట్లతో మాధవరం - సిప్కాట్, లైట్‌హౌస్ - పూందమల్లి, మాధవరం - చోళింగనల్లూరు తదితర మూడు మార్గాల్లో 118.9 కి.మీ. వరకు రైలు మార్గాల నిర్మాణం, రైల్వేస్టేషన్ల పనులు చురుకుగా సాగుతున్న విషయం తెలిసిందే. 2026లోగా ఈ మూడు మార్గాల్లో మెట్రోరైళ్లను నడిపేందుకు మెట్రోరైల్ అధికారులు నిర్ణయించారు.

ముందుగా ఏ మార్గంలో పనులు పూర్తవుతాయో ఆ మార్గంలో మెట్రోరైలు సేవలు ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఈ రెండోవిడత మెట్రోరైలు మార్గాల్లో ప్రయోగాత్మకంగా డ్రైవర్ రహిత రైళ్లను నడిపేందుకు కూడా సిద్ధమవుతున్నారు. ఆ మేరకు మొదటి డ్రైవర్ రహిత మెట్రోరైలును అక్టోబర్‌లో పూందమల్లిలో ఉన్న మెట్రోరైలు డిపో నిర్వాహకులకు అప్పగించారు. ఈ రైలు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీలో తయారవుతోంది. మరో తొమ్మిది డ్రైవర్ రహిత రైళ్లు వచ్చే ఏడాది మార్చిలోగా నగరానికి చేరుకోనున్నాయి.

ప్రస్తుతం డ్రైవర్లతో కూడిన నాలుగు బోగీల రైళ్లు నడుపుతున్నారు. రెండో దశ మెట్రోరైలు ప్రాజెక్టులో డ్రైవర్ లేకుండా మూడు బోగీలు కలిగిన రైళ్లను నడపబోతున్నారు. ప్రయాణికుల అవసరాలనుబట్టి ఈ డ్రైవర్ రహిత రైళ్ల బోగీల సంఖ్యలను ఆరుదాకా పెంచే యోచనలో కూడా ఉన్నాయని మెట్రోరైల్వే అధికారులు చెబుతున్నారు. ఈ డ్రైవర్ రహిత మెట్రోరైలు ట్రయల్ రన్ గత వారం రోజులకు పైగా జరుగుతున్నాయి. ఈ నెలాఖరులను ఈ రైళ్ల పనితీరును మెట్రోరైల్వే భద్రతా విభాగం ఉన్నతాధికారులు పరిశీలించనున్నారు.

## జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో రచ్చ.. రచ్చ

◆ఎమ్మెల్యేల కుమ్ములాట

◆అసెంబ్లీ మార్షల్స్ జోక్యం



శ్రీనగర్: జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో ఆర్టికల్ 370 పునరుద్ధరణపై చేపట్టిన చర్చతో రసాభాస అయింది. ఎమ్మెల్యేలు పరస్పరం దాడులు చేసుకొన్నారు. గురువారం అసెంబ్లీ కార్యక్రమాలు మొదలుకాగానే.. ఇంజినీర్ రషీద్ సోదరుడు, ఎమ్మెల్యే ఖుర్షీద్ అహ్మద్ షేక్ ఆర్టికల్ 370 పునరుద్ధరించాలనే బ్యానర్‌ను ప్రదర్శించగా, దీనిపై ప్రతిపక్ష బీజేపీ నేత సునీల్ శర్మ అభ్యంతరం తెలిపారు. దీంతో తీవ్ర గందరగోళం మొదలైంది. ఎమ్మెల్యేలు ఒకరిపైకి మరొకరు దూసుకుపోయి పిడిగుద్దులతో దాడులు చేసుకొన్నారు. దీంతో రంగంలోకి దిగిన ఆసెంబ్లీ మార్షల్స్ దాడులకు దిగిన ఎమ్మెల్యేలను విడదీశారు. కొందరు, బీజేపీ ఎమ్మెల్యేలను బయటకు పంపారు. ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఖుర్షీద్‌కు అనుకూలంగా స్పీకర్ పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారని ఆరోపించారు. స్పీకర్ సభను కొద్ది సేపు వాయిదా వేశారు.

ఆర్టికల్ 370 పునరుద్ధరించాలని తీర్మానం 2019 లో కేంద్రం తొలగించిన ఆర్టికల్ 370, 32ఏ ను పునరుద్ధరించాలని కోరుతూ పీడీపీ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది. ప్రత్యేక రాష్ట్ర హోదాను కూడా ఇవ్వాలని కోరింది. బుధవారం కూడా జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని పునరుద్ధరించాలంటూ శాసనసభ తీర్మానం చేసింది. దీనిని కూడా బీజేపీ సభ్యులు వ్యతిరేకిస్తూ తీర్మానం కాపీలను చించివేశారు.

ఈ ఘటనపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర రైనా స్పందిస్తూ నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీలు జాతి వ్యతిరేక శక్తులకు ఆశ్రయం ఇస్తున్నాయని ఆరోపించారు. 'కాంగ్రెస్ పాక్‌తో చేయి కలిపింది.. ఉగ్రవాదులతో చేయి కలిపింది' అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## క్రేన్ నుంచి పడిన దిమ్మ.. బైక్‌పై వెళ్తున్న పోలీస్ దుర్మరణం



లక్నో: నిర్మాణంలో ఉన్న ఓవర్‌బ్రిడ్జికి చెందిన బరువైన దిమ్మ క్రేన్ నుంచి బైక్‌పై వెళ్తున్న పోలీస్‌పై పడింది. దీంతో ఆ పోలీసు దాని కింద నలిగి మరణించాడు. బైక్ వెనుక కూర్చొన్న మరో పోలీస్ తీవ్రంగా గాయపడ్డాడు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. నకహా రైల్వే క్రాసింగ్ వద్ద ఓవర్‌బ్రిడ్జి నిర్మిస్తున్నారు. గురువారం ఉదయం 10 క్వింటాళ్ల బరువైన అల్యూమినియం గిడ్డర్‌ను క్రేన్ సహాయంతో వంతెనపైకి చేర్చేందుకు ప్రయత్నించారు.

కాగా, క్రేన్ గొలుసులు తెగడంతో బైక్‌పై వెళ్తున్న పోలీస్‌పై ఆ దిమ్మ పడింది. దీంతో దాని కింద నలిగి అతడు మరణించాడు. మృతుడు ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌కు చెందిన 45 ఏళ్ల విజేంద్ర సింగ్‌గా గుర్తించారు. బైక్ వెనుక కూర్చొన్న పోలీస్ ఇన్‌స్పెక్టర్ మానాయే కుందు తీవ్రంగా గాయపడ్డాడు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు. ఇదిలావుండగా ఈ ప్రమాదం తర్వాత క్రేన్ ఆపరేటర్ అక్కడి నుంచి పారిపోయాడు. పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్), ప్రభుత్వ రైల్వే పోలీసులు (జీఆర్పీ) సహా స్థానిక అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే గిడ్డర్‌ను వంతెనపైకి చేర్చేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం, ట్రాఫిక్‌ను నిరోధించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి.